నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
19వ వసంతంలోకి..
ప్రకాశం
బాపట్ల
సోమవారం 27 అక్టోబరు 2025
పేజీలు 8

# ఆక్రమించి.. అమ్మేశారు!!



సాగర్ కాలువకు సమీపంలో ఆక్రమించి నిర్మించిన ప్రహరీ

- సాగర్ కాలువ భూముల్లోనూ అక్రమంగా ప్లాట్లు
- రెచ్చిపోయిన రియల్ ఎస్టేట్ వ్యాపారులు
- రెండెకరాలకు అనుమతి, 20 ఎకరాల్లో అమ్మకాలు
- వైసిపి ప్రభుత్వంలో నాయకులు, వ్యాపారుల అక్రమాలు
- వైసిపి నాయకులకు వంత పాడిన అధికారులు
- దర్శి పట్టణంలోని లంకోజనపల్లి రోడ్డులో భూమాయాజాలం
- సమగ్ర విచారణ జరపాలంటున్న స్థానికులు
- సాగర్ భూములు రీసర్వే చేయాలని డిమాండ్

**సూర్యప్రతినిధి, ఒంగోలు**

అధికారం ఉందని ఇష్టారీతిన వ్యవహరించి అమాయకులను ఎంచుకుని అక్రమాలకు అడ్డగా చేసుకొని నిబంధనలు విరుద్ధంగా తమ వెంచర్లను కట్టబెట్టి ప్రజలు నష్టపోయేలా చేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు. దర్శి పట్టణంలోని లంకోజనపల్లి రోడ్డులో రియల్ ఎస్టేట్ వ్యాపారులు చేసిన భూదందా కలగజేస్తుంది. సాగర్ కాలువకు సమీపాన ఉన్న 2 ఎకరాల భూములను కొనుగోలు చేయడం వాటికి అనుమతులు తీసుకోవడం వాటి ఆధారంగా దాని చుట్టుపక్కల ఉండే మరింత భూములను కొనుగోలు చేసి మిగిలిన భూములకు అనుమతులు లేకపోయినా ప్లాట్లు వేసి విక్రయాలు జరిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో యథేచ్ఛగా ఈ వ్యవహారం కొనసాగిన తమకున్న అధికార బలంతో అధికారులను నయాన భయాన తమ దారిలోకి తెచ్చుకుని

మిగతా 6లో

సాగర్ కాలువ భూములను ఆక్రమించారు.. నిబంధనలకు పాతర వేసి అమ్ముకున్నారు.. కోట్లు కూడా పెట్టుకున్నారు, అధికారులను అడ్డంగా బుక్ చేశారు.. ప్రశ్నించిన వారిపై వేధింపులు చేశారు.. అక్రమం అని తెలిసిన ప్రజలకు అంటగట్టి మోసం చేశారు.. గత వైసిపి ప్రభుత్వం లో దర్శి పట్టణంలోని లంకోజిపల్లి రోడ్ లో వెంచర్ల పేరిట రియల్ ఎస్టేట్ వ్యాపారులు సాగించిన భూధందా హాట్ టాపిక్‌గా మారింది.. రియల్ ఎస్టేట్ వ్యాపారుల అక్రమాలకు ప్రత్యేక దర్యాప్తు చేసి, రీ సర్వే ద్వారా భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.





## పరుగులు తీస్తున్న అభివృద్ధి, సంక్షేమం

**మార్టూరులో అరకు కాఫీ సెంటర్‌ను ప్రారంభం**

**ఎఫర్ట్ సహకారంతో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం**

**రూ.60 లక్షల సిసి రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే ఏలూరి**

పర్చూరు, మేజర్‌న్యూస్: ప్రజా సంక్షేమం, గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. ప్రజల అవసరాలను తీర్చే విధంగా ప్రతి పంచాయతీలో అభివృద్ధిని పరుగులు పట్టించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఆదివారం మార్టూరులో ఎమ్మెల్యే ఏలూరి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. తొలుత మార్టూరు హైవేపై డిఆర్డిఏ సెర్ప్ సహకారంతో ఏర్పాటు చేసిన అరకు కాఫీ సెంటర్‌ను ఎమ్మెల్యే ఏలూరి ప్రారంభించారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, ఇది ఆరంభమని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం ప్రోత్సాహంతో గ్రామస్థాయిలో స్వయం ఉపాధి కార్యక్రమాలు బలపడాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం మార్టూరు సుగాలి తండాలో ఎఫర్ట్ సంస్థ సహకారంతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. శుద్ధమైన తాగునీరు ప్రజలకు అందించడం ద్వారా ఆరోగ్య పరిరక్షణ సాధ్యమవుతుందని

మిగతా 6లో

# రానున్న మూడు రోజులు భారీ వర్షాలు

**'మొంథా' తుఫాన్‌పై అప్రమత్తంగా ఉండాలి**

**ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి**

**తుఫాన్ ప్రత్యేక అధికారి కోన శశిధర్ ఆదేశాలు**




ఒంగోలు, మేజర్‌న్యూస్ : 'మొంథా' తుపాను ముప్పు నేపథ్యంలో రానున్న మూడు రోజులు జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టాలు కలుగకుండా తగు ముందస్తు జాగ్రత్త తీసుకోవాలని స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ సెక్రెటరి, మొంథా తుఫాన్ ప్రత్యేక అధికారి కోన శశిధర్ అధికారులను ఆదేశించారు. ఆదివారం సాయంత్రం ఒంగోలు కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో మొంథా తుఫాన్ నేపథ్యంలో చేపట్టవలసిన ముందస్తు చర్యలుపై ప్రకాశం జిల్లా ప్రత్యేక అధికారి కోన శశిధర్, జిల్లా కలెక్టర్ పి. రాజాబాబుతో కలసి అధికారులతో సమావేశమై, శాఖల వారీగా చేపట్టవలసిన ముందస్తు ఏర్పాట్లుపై సమీక్షించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'మొంథా' తుపాను ముప్పు నేపథ్యంలో రానున్న మూడు రోజులు 27,28,29 తేదీల్లో జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టాలు కలుగకుండా తగు

మిగతా 6లో



## పునరావాస కేంద్రాలు పరిశీలించిన కలెక్టర్

8 లో...

# ఒంగోలులో దారుణం

- ఇద్దరు క్యాటరింగ్ మహిళల మధ్య వివాదం
- లక్ష్మీచౌదరి అనే మహిళను కిడ్నాప్ చేసి చిత్రహింసలు
- వివస్త్రను చేసి వీడియోలు చిత్రీకరణ
- సోషల్ మీడియాలో వీడియోలు పెట్టిన యువకులు
- ఫ్రెండ్ సహాయంతో తప్పించుకొని స్టేషన్‌లో ఫిర్యాదు, కేసు నమోదు
- పోలీసుల అదుపులో ఇద్దరు మహిళలు

8 లో...

## త్వరగా పనులు పూర్తి చేయాలి

**పాత రిమ్స్‌లో ఆర్‌టిజిఎస్ భవన్‌ను పరిశీలించిన కలెక్టర్ రాజాబాబు**

5 లో...

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# మొంథా తుపానుపై జాగ్రత్తలు వహించాలి: డిప్యూటీ కలెక్టర్



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్:మొంథా తుఫాను సందర్భంగా మండల పరిధిలోని అధికారులు ప్రజలకు తగు సూచనలు చేసి ఎటువంటి నష్టం జరగకుండా జాగ్రత్తలు పాటించే విధంగా చూడాలని వేమూరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి,జిల్లా డిప్యూటీ కలెక్టర్ యం నాగిరెడ్డి తెలిపారు.ఆదివారం మొంథా తుఫాను నేపథ్యంలో భట్టిప్రోలు మండల రెవెన్యూ కార్యాలయములో తహశీల్దార్ ఎం శ్రీనివాసరావు అధ్యక్షతన వేమూరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి డిప్యూటీ కలెక్టర్ యం.నాగిరెడ్డి మండల ప్రత్యేక అధికారి డాక్టర్.బి.వేణుగోపాల్,మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్ వెంకటరమణ,స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎం శివయ్య,ఇతర అధికారులు మరియు గ్రామ రెవెన్యూ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి మొంథా తుఫాను సందర్భముగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు,చేయవలసిన పనులు మొదలగు విషయాలపై సూచనలు చేశారు.తుఫాన్ తీవ్రత ఎక్కువగా ఉన్నచో బయటకు రావద్దనే. ఇంట్లో ఉండి సురక్షితంగా ఉండం డాలన్నారు. గోడలు,కిటికీలు బలంగా ఉండే చోట్ల కూర్చో వాలని,ఇంట్లో చిన్న పిల్లలు మరియు వృద్ధులు ఉన్న చోమీ సంరక్షణలో జాగ్రత్తగా ఉంచుకోవాల న్నారు.తుఫాన్ సమయంలో విద్యుత్,గ్యాస్ సిలెండర్లు దెబ్బతిన్నపుడు ప్రమాదకరం కావచ్చు నాని,టార్చ్ లైట్ మరియు కొవ్వొత్తులు సిద్ధముగా ఉంచుకోవాల న్నారు. తుఫాన్ సమయంలో నిత్యావస రాలు,నీటి సరఫరా అందుబాటులో లేకపోవచ్చు కావున వీటిని ముందుగానే అవసరానికి సరిపడా సిద్ధం చేసుకోవాల న్నారు. ప్రభుత్వ,గ్రామస్థాయి అధికారుల నుంచి వచ్చే హెచ్చరికలను, సూచన లను పాటించాలని ,ఏమైనా సమస్యలు ఉన్నచో తహశీల్దారు వారి కార్యాలయము,భట్టిప్రోలు కంట్రోల్ రూమ్ నెం. 8179886300కు తెలియపరచాలన్నారు.ఈ జాగ్రత్తలు పాటిస్తే,తుఫాన్ సమయంలో సురక్షితం గా ఉండవచ్చు నని ఆయన తెలిపారు.



## అధికారులు అందుబాటులో ఉండాలి: ఎంపిడివో


నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మంతా తుఫాన్ ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు అధికారులు సంసిద్ధంగా ఉండాలని ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి సూచించారు. ఈ సందర్భంగా ఆదివారం నిజాంపట్నం మండల పరిస్థితి కార్యాలయంలో మండలంలో ఉన్న అన్ని గ్రామపంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయతి అధికారులు అందుబాటులో ఉండి శానిటేషన్ వర్కర్లను అప్రమత్తం చేసి ఎప్పటి దు గ్రామాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ ప్రజలు మూడు రోజులకు సరిపడా నిత్యవసర సరుకులు, కూరగాయలు ఇంట్లో స్టాక్ పెట్టుకునేలా వారికి గ్రామ అధికారులు సూచనలు ఇవ్వాలని ఆమె తెలిపారు. విపత్తులు వచ్చినప్పుడు కరెంటు పోతుంది అందుచేత జనరేటర్లు అందుబాటులో ఉంచుకోవాలని అధికారులు సిబ్బంది కార్యాలయాలలో ప్రజలకు అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ లక్ష్మణ్ నారాయణ, కార్యదర్శులు ఉన్నారు.





## నిజాంపట్నం తీరంలో గట్టి బందోబస్తు

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మెంతా తుఫాను హెచ్చరికలతో నిజాం పట్నం హార్బర్ సముద్రతీరానికి వెళ్లే ప్రధాన రహదారి తాత్కాల్కంగా మూసి వేశారు. తుఫాను ప్రభావం సముద్రం ఉద్రిక్తతతో అల్లకొల్లోలంగా ఉంటుంది ప్రమాదాలు జరగకుండా జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఆదివారం నుండి సముద్ర తీరానికి వెళ్లి రహదారికి గేట్లు అమర్చి మూసివేశారు. నిజాంపట్నం ఎస్ఐ. కందుల తిరుపతిరావు తన సిబ్బందితో మరియు మెరైన్ సీఐ సురేష్ బాబు, ఎస్సై ఖలీం, వారి సిబ్బందితో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తు న్నారు. సముద్రతీరానికి వెళ్లే యాత్రికులను వెనక్కి పంపివేస్తున్నారు. గట్టి బందోబస్తు నిర్వహిస్తున్నారు. మెంతా తుఫాన్ బలపడుతుందని అధికారులు చెప్పున్నారు. సముద్రంలో చేపల వేటకు వెళ్లిన బోట్లన్నీ హార్బర్లకు చేరి నిలుపుదల చేశారని ఎఫ్డిఓ కిషోర్ రెడ్డి తెలిపారు. సముద్రం మాత్రం ప్రశాంతంగా ఉంది నిజాంపట్నం హార్బర్ లో ఒకటవ నెంబర్ ప్రమాద హెచ్చరిక ఎగరవేసినట్లు కన్జర్వేటర్ వెంకట నరసింహమూర్తి తెలిపారు.



## తిరుపతిరావు సంస్మరణ సభలో ఎమ్మెల్యే

అమృతలూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: అమృతలూరు మండలం కోరుతాడిపర్రు గ్రామానికి చెందిన పెదపూడి సొసైటీ డైరెక్టర్ జూటూరి తిరుపతి రావు(బుజ్జి)(55)సంస్మరణ సభలో వేమూరు శాసనసభ్యులు నక్క ఆనందబాబు పాల్గొని నివాళులు అర్పించారు.మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో ఉప్పలూరు టిడిపి నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## గంగమ్మకు ప్రత్యేక పూజలు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: జిల్లాలో ప్రసిద్ధిగాంచిన గంటి గంగాభవాని అమ్మవారికి మహిళా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి పొంగల్ పెట్టి నైవేద్యం సమర్పించి ధ్వజస్తంభం వద్ద కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ అర్చకులు కామేశ్వర శర్మ అమ్మవారి పూజారి బాలరాజు యాదవ్, పి.విజయలక్ష్మి అమ్మవారిని ప్రత్యేక అలంకరణ చేశారు. ఆలయ అధికారులు, రికార్డ్ అసిస్టెంట్ ప్రసాదు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

## పుస్తక పఠనంతో జ్ఞానఅభివృద్ధితో పాటు ఏకాగ్రత



అద్దంకి మేజర్‌న్యూస్: అద్దంకి పట్టణంలోని కమిటేశ్వర స్వామి దేవాల యం నందు మరో గ్రంథాలయం ఉద్య మంలో భాగంగా పుస్తక పఠన కార్యక్ర మం ఆదివారం జరిగింది. బాల బాలి కలు దినపత్రికలు చెకుముకి మ్యాగజైన్స్ మరియు నీతి కథలు పుస్తకాలు చదివి నారు. మరియు వాటిలోని అన్ని నీతి వాక్యములు చదివి వినిపించారు. అద్దంకి పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మన్నం త్రిమూర్తులు మాట్లాడుతూ పుస్తక పఠనం జ్ఞాన అభివృద్ధి తో పాటు ఏకాగ్రత మొదలగునవి మెరుగవుతాయని మనసుకు ప్రశాంతత చేకూరుతుందని అన్నారు. విశ్రాంత గ్రంథ పాలకుడు సిహెచ్ సుగుణ రావు మాట్లాడుతూ ఒక మంచి పుస్తకం వంద మంది స్నేహితులతో సమానమని చిన్నప్పటినుంచి పుస్తకం పట్టణం ఎంతో మంచి భవిష్యత్తును ఇస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య జిల్లా అధ్యక్షులు కాపూరు రఘు చంద్, తంగా శ్రీనివాసరావు, జ్యోతి రమేష్, ఎర్రయ్య, రమేష్ విద్యార్థిని విద్యార్థులు పెద్దలు పాల్గొన్నారు.

## దేవాలయాల అధికారులతో సమీక్షా సమావేశం



అద్దంకి, మేజర్‌న్యూస్: బాపట్ల, ప్రకాశం జిల్లాల దేవాలయాల అధికా రులతో సమీక్షా సమావేశం దేవాదా యశాఖ అధీనంలోని ఆలయ భూము ల్ని కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని తిరుపతి ప్రాంతీయ సంయుక్త కమిషనర్ సూర్యచంద్ర శేఖర్ అజాద్ అన్నారు. శింగరకొండ తితిదే కళ్యాణమండపం వద్ద ఆదివారం ఉదయం బాపట్ల, ప్రకాశం జిల్లాల్లోని దేవాలయాల ఇన్స్పెక్టర్ లు, కార్య నిర్వాహకులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు బాపట్ల జిల్లాలో 15 వేల ఎకరాలు రెవిన్యూ దస్త్రాల్లో స్వామి వారిపేరిట నమోద య్యాయని, మరో 3200 ఎకరాలు నమోదు కావాల్సి ఉందన్నారు. ప్రకాశం జిల్లాలో 19వేలు మాత్రమే నమోదయ్యాయని, మరో 5000 ఎకరాలు నమోదు కావాల్సి ఉంద న్నారు. పశ్చిమ ప్రకాశం లోని కొన్ని ప్రాం తాలకు చెందిన అధికారులు ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన కారణంగా పెండింగ్ శాతం ఎక్కువగా ఉన్నట్లు చెప్పారు. సింగేల్ ట్రస్టీల అనుమతులు అవసరం లేదని, ఆలయ భూమిగా భావించినట్లయితే వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. ఉదయం 11 నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు సమీక్ష జరిగింది. కార్యక్రమంలో గుంటూరు ఉపకమిషనర్ కేవీశ్రీనివాస్, బాపట్ల, ప్రకాశం జిల్లా అధికారులు సూర్యప్రకాష్, పానకాలరావు, శింగరకొండ ఆలయ సహాయ కమిషనర్, ఎం తిమ్మానాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీలో ఎరిక్షన్‌బాబు






యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: పేదల ప్రాణాలకు పరమాధారం సీఎం రిలీఫ్ ఫండ్ అని తెలుగుదేశం పార్టీ యర్రగొండపాలెం నియోజకవర్గ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు. రోగులతో తల్లడిల్లుతున్న కుటుంబా లకు సీఎం చంద్రబాబు నాయుడు అందిస్తున్న సహాయం సంజీవినిలా మారిందని ఆయన పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం టిడిపి కార్యాలయంలో శనివారం నిర్వహించిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్ర మంలో వివిధ రోగాలతో చికిత్స పొందిన 29 మంది లబ్ధిదారులకు రూ.23,27,678లు విలువైన చెక్కులను ఎరిక్షన్ బాబు స్వహస్తాలతో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాటా డుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదల రక్షకుడు కష్టకాలంలో ఉన్నవారికి అం డగా ఉండడం ఆయన తత్వం. సీఎం రిలీఫ్ ఫండ్ ప్రతి పేద కుటుంబానికి ప్రాణదానం లాంటిదే అన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదా రులు సీఎం చంద్రబాబు, ఎరిక్షన్ బాబుకు కృత జ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నా యకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## మొంథాపై అవగాహన శిబిరాలు

నగరం, మేజర్‌న్యూస్: మంతా తుఫాను కారణంగా అత్యంత భారీ వర్షాలు కురిసే ప్రమాదం ఉన్నందున మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయితీల్లోని ప్రజలకు స్థానిక ఎంపీడీఓ బొర్రా శ్రీనివాసరావు అవగాహన శిబిరాలు నిర్వహించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంతోపాటు లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలకు ప్రాణ, ఆస్తి నష్టం కలుగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టామన్నారు. అవసరమైన చోట్ల రక్షణ శిబిరాలు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన చెప్పారు. కార్యక్రమంలో ఎఇ పిఆర్ సురేంద్ర, హౌసింగ్ ఎఇ రాజ్‌కుమార్, ఎఇ శివరామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.



## బిజెపి మండల అధ్యక్షులుగా మణికంఠ

కర్లపాలెం, మేజర్ న్యూస్:బీజేపీ పార్టీ కర్లపాలెం మండల అధ్యక్షులుగా పసుపులేటి మణికంఠ నియామకం. బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాధవన్ ,కౌన్సిల్ సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్ ఆదేశాలతో జిల్లా అధ్యక్షులు బంగారుబాబు మణికంఠ ను ప్రకటించారు. గాన గంధర్వులు రఘుకుల తిలక కొండలస్వామి తనయుడు మణికంఠ. బాపట్ల బీజేపీ పార్టీ కార్యాలయంలో ఆదివారం బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షులు కొండుముది బంగారుబాబు,కొక్కిలిగడ్డ శ్రీనివాసరాజు,పిట్టు సాంబిరెడ్డి, ఎర్ర శ్రీనివాస రెడ్డి, మైనార్టీ నాయకులు షేక్ కరిముల్లా ,పలు మండలాల అధ్యక్షులు,కార్యదర్శులు మణికంఠ ను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## నీటి కుంటలో పడి పశువుల కాపరి మృతి



టంగుటూరు, మేజర్ న్యూస్: మండలంలోని ఆలకూరపాడు గ్రామానికి చెందిన అవివాహితుడు దివి సుందరయ్య (54) శనివారం తన గేదెలు మేపుకోవడానికి అనంతవరం గ్రామం వైపు వెళ్లే పొలాలు వైపు వెళ్లి ప్రమాదశాత్తు కుంటలో కాలు జారిపడి చనిపోయినట్లు పోలీసులు తెలిపారు. మృతి అన్న దివి వెంకయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# 'మొంథా' తుపాను పై అధికారులకు సూచనలు

చీమకుర్తి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ విపత్తుల నిర్వహణ శాఖ ప్రకాశం జిల్లాకు తుఫాన్ హెచ్చరిక జారీ చేసిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశముల మేరకు చీమకుర్తి మండలంలోని మండల స్థాయి అధికారులతో చీమకుర్తి మండల స్పెషల్ ఆఫీసర్,, డిప్యూటీ డైరెక్టర్ అఫ్ మైన్స్ & జియాలజీ రాజ శేఖర్ అధ్యక్షతన "మొంథా తుఫాన్" గురించి తీసు కొవలసిన ముందస్తు జాగ్రత్తలపై ఆదివారం తహ సీల్దార్ కార్యాలయంలో సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశంలో 26,27,28,29 తేదిలలో రాబోయే తుఫాన్‌కి సంబంధించి చీమకుర్తి మండ లంలో భారీ వర్షాలకు ప్రభావమగు ప్రాంతాలను గుర్తించి తీసుకొనవలసిన జాగ్రతలు గురించి గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించాలని ప్రజలకు ఎలాంటి అసౌకర్యము కలుగకుండా ముందస్తు జాగ్రతలు తీసుకోనవలేనని, గ్రామాలలో



గల చెరువులు నిండి ఏమైనా కట్టలు తెగే విధంగా ఉన్నాయేమో గుర్తించాలని వాగులు వద్ద నీటి ప్రవాహం సమయంలో ప్రజలు ఆ మార్గం గుండా ప్రయాణం చేయకుండా ఉండేలా చూడాలని గ్రామాలలో లోతట్టు ప్రాంతాలను ప్రజలను గుర్తించి వారిని వెంటనే తరలించి సురక్షిత ప్రాంతాలకు తరలించి వారికీ బోజన మరియు వైద్య సదుపాయాలను కల్పించాలని మండల పరిధిలో ఏమైనా సంఘటనలు జరిగిన వెంటనే తహశీల్దార్ కార్యాలయములోని కంట్రోల్ రూమ్ 92810 34445 నకు వెంటనే సమాచారం అందించాలని మండల స్థాయి అధికారులు అందరికి మండల స్పెషల్ ఆఫీసర్ రాజశేఖర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ ఆర్.బ్రహ్మయ్య, యం.పి.డి.వో. రాఘవేంద్ర, మున్సిపల్ కమీషనర్ రామకృష్ణయ్య, సబ్ ఇన్స్పెక్టర్ కృష్ణయ్య, మెడికల్ డిపార్టుమెంటు నుండి డా.ఖాదిర్ రసూల్, డా.పి.హరిణి, డా.నవీన్ కుమార్, ఎలక్ట్రికల్ ఏఈ, ఐసిడిఎస్ సూపర్ వైజర్లు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శాంతి ప్రియ,ఏఈ, పిఆర్ సునీల్ కుమార్, మండల విద్యాశాఖ అధికారులు నరసింహారావు, శివాజీ, ఇరిగేషన్ ఏఈ త్రివిక్రమ్ పాల్గొన్నారు.



## అనాధాశ్రమానికి డాక్టర్ జవహర్ రూ.68 వేలు ఆర్థిక సహాయం

చీమకుర్తి, మేజర్‌న్యూస్: పుట్టినరోజు జరుపు కుంటున్న ప్రముఖ వైద్యులు డాక్టర్ జవహర్ గారి సతీమణి మాధవి పుట్టినరోజు సందర్భంగా ఖాదర్ భాష అనాధ వృద్ధాశ్రమంను సందర్శించి 68వ పుట్టినరోజు రూ.68వేలను ఆర్థిక సహాయాన్ని ఆశ్రమానికి అందజేశారు. ఈ సందర్భముగా డాక్టర్ బి జవహర్ మాట్లాడుతూ ప్రతి పుట్టినరోజుకు మరో 1000 రూపాయలు పెంచుకుంటూ ఇదే విధంగా ఇస్తానని తెలియజేశారు. ఆశ్రమం నిర్వాహకులు డాక్టర్ జవహర్ దంపతులను శాలువా, పూల దండలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాటిబండ్ల గంగయ్య, వృద్ధాశ్రమ నిర్వాహకులు, వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు అందుబాటులో ఉండాలి: తహసీల్దార్



సంతమాగులూరు మేజర్‌న్యూస్: బంగాళాఖాతం లో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో సోమవారం నుండి బుధవారం వరకు బాపట్ల జిల్లా కలెక్టర్ వి వినోద్‌కుమార్ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని శాఖల అధికారులు గ్రామ సచివాలయ సిబ్బంది ప్రజ లకు గ్రామాలలో అందుబాటులో ఉండాలని తాసిల్దార్ కే రవిబాబు ఆదేశించారు. గురువారం నుండి జిల్లాలో మంద తుఫాను ప్రభావంతో మండలంలోని అన్ని శాఖల అధికారులు గ్రామాలలో అందుబాటులో ఉండాలని ఆయన ఆదేశించారు. అత్యవసర పరిస్థితులలో సంతమాగులూరులోని ఎస్సీ హాస్టల్ సముదాయంలో ఏల్చూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సముదాయంలో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశామని అధికారులు అప్రమత్తమై ఉండి అవసరమైన బాధితులను పునరావసర కేంద్రాలకు తరలించాలని ఆయన ఆదేశించారు అన్ని శాఖల ఉద్యోగులకు సాధారణ సెలవులు రద్దు చేశామని ఆయన తెలియజేశారు. ఆరోగ్య సమస్యలు ఉన్న ఉద్యోగులకు మాత్రమే మినహాయింపు ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకించాలి

**వైకాపా మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి అన్నా వెంకట రాంబాబు**

పొదిలి, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ అన్నా వెంకట రాంబాబు కోరారు మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాస్‌రెడ్డి. ఆది వారం స్థానిక 16వ వార్డులో అధ్యక్షులు వైకాపా నాయకులు ఉడుములవరలక్ష్మమ్మ, ఆధ్వర్యం లో ఘన స్వాగతం పలికారు పూలమాలేసి స్వాగతం పలికారు చేపట్టిన కోటి సంతకాల కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలన చేస్తుం దని విమర్శించారు. అనంతరం ఈనెల 28న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మార్కాపురం నియో జకవర్గ ఇన్చార్జి అన్నా వెంకట రాంబాబు ఆధ్వర్యం లో ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ చేయడానికి నిరసిస్తూ చేపట్టనున్న ప్రజా ఉద్యమ ర్యాలీ పోస్టర్ను ఆయన ఆవిష్కరిం చారు. ఈ ప్రజా ఉద్యమ ర్యాలీలో వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కెవి రమణారెడ్డి, వైకాపా నగర



పంచాయతీ అధ్యక్షులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్లు వై వెంకటేశ్వరరావు, జి శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి గోలమారి చెన్నారెడ్డి మాజీ జెడ్పిటిసి సాయిరాజేశ్వరరావు మండల కన్వీనర్ గుజ్జుల సంజీవరెడ్డి, మాజీ పట్టణ కన్వీనర్ షేక్ నూర్జహాన్ బేగం మాజీ ఎంపీపీ కోవెలకుంట్ల నరసింహారావు మాజీ కోఆప్షన్ నెంబర్, మాజీ వార్డు సభ్యులు చోట ఖాసిం పేరం సుభాష్ చంద్రబోస్ రెడ్డి, వర్షం ఫిరోజ్, షేక్ నాయబ పులిగల శ్రీనివాస్ యాదవ్ సింగారెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కార్యకర్తలతో కలిసి 'మన్ కీ బాత్'ను వీక్షించిన సూర్యకల్యాణ్‌చక్రవర్తి



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు కేంద్రం లోని 4వ మండలం, డివిజన్ 37, బూత్ నంబర్ 80లో బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సెల్స్ కో కన్వీనర్ – డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి 127వ మన్‌కి బాత్ కార్యక్రమాన్నిభారతీయ జనతాపార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోడీ మన్‌కి బాత్ కార్యక్రమం దేశ ప్రజలకు ప్రేరణనిచ్చే అనేక అంశాలను స్పష్టంగా తెలియజేస్తూ, సమాజ నిర్మాణంలో ప్రతి పౌరుడి పాత్ర ఎంత ముఖ్యమో తెలియజేస్తుందని అన్నారు. దాంట్లో భాగంగా ఈసారి ప్రధాని మోడీ అనేక అంశాలను ప్రస్తావించారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాస రావు, కాకర్ల నరసింహారావు, భ్రమరాంబ, రవి శంకర్, శీలం వెంకటెశ్వరరెడ్డి, ఒంగోలు మండ లం–4 బీజేపీ అధ్యక్షులు భూపతి కృష్ణ, మండ లం–5 అధ్యక్షులు గరికపాటి వంశీకృష్ణ, దుర్గ, నాగలక్ష్మి శ్రీమన్నారాయణ, బీజేపీ కార్యకర్తలు, నాయకులు, వివిధ వర్గాలకు చెందిన మేధావులు మన్‌కీ బాత్ వీక్షించిన వారిలో ఉన్నారు.

## భూపాల్ కుమారుడికి క్రిష్ణ కిశోర్ ఘననివాళి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ఉయ్యాలవాడ పంచాయతీ అంకాలమ్మ పల్లి గ్రామంలో కాకి భూపాల్ కుమారుడు శుక్రవారం రోజు ప్రమాదవశాత్తు మైనంపాడు వాగులో పడి మృతుచెందాడు. విషయం తెలుసుకున్న తెలుగు దేశం పార్టీ నాయకులు ముత్తుముల క్రిష్ణ కిశోర్ రెడ్డి వారి నివాసం వద్దకు వెళ్లి పూలమాల వేసి నివాళులర్పించారు. వీరితోపాటు గిద్దలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, గోపా లకృష్ణ, శేఖర్, రామకృష్ణ, విజయరాజు, సుబ్బా రావు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## మానవతా స్వచ్ఛంద సేవా సంస్థకు మైక్ సెట్ బహుకరణ



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ నెలవారి సమావేశం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో సంస్థ చేయవలసిన సామాజిక కార్యక్రమాలను అధ్యక్షులు యం.సత్యనారాయణరెడ్డి సభ్యులకు వివరించారు. సభ్యత్వం అత్యధికంగా నమోదు చేసిన విశ్వనాథ్‌ను సన్మానించారు. సూర్య విద్యా నికేతన్ పాఠశాల కరస్పాండెంట్ బ్రహ్మానంద రెడ్డి తన సొంత నిధులతో మైక్ సెట్‌ను సంస్థకు అందజేశారు. ఈసందర్భంగా మానవతా స్వచ్ఛంద సేవ సంస్థ సభ్యులు బ్రహ్మానందరెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో సంస్థ గౌరవాధ్యక్షులు గంజి వీరయ్య, చైర్మన్ శివారెడ్డి, కన్వీనర్ రామ కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, ట్రెజరర్ వెంకటేశ్వర్లు, జిల్లా సభ్యులు ఏసేబు, సోషల్ మీడియా కన్వీనర్ పిచ్చయ్య, వివిధ విభాగాల కమిటీ అధ్యక్షులు, సభ్యులు పాల్గొన్నారు.

## కోనసీమ తిరుమలలో ఆకుపాటి పూజలు



పామూరు, మేజర్‌న్యూస్: కోనసీమ జిల్లా వాడపల్లి గ్రామంలోని గోదావరి తీరాన వెలసి ఉన్న కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని టిడిపి యువ నాయకుడు పట్టణ రెండవ ప్రాదేశిక ఎంపీటీసీ సభ్యుడు ఆకుపాటి వెంకటేష్ కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి ఆశీస్సులు పొందిన అనంతరం ఆలయ అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆకుపాటి వెంకటేష్ మాట్లాడుతూ కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామిని మనసారా ఆరాధిస్తే తప్పక అనుగ్రహిస్తారు. ఈ భూమి మీద భక్తి నమ్మకానికి ఇది నిదర్శనం అని తెలిపారు.

## అన్ని పాఠశాలలకు మూడు రోజుల సెలవులు

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: తీవ్ర వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా ఈ నెల 27 నుండి 29 వరకు పుల్లల చెరువు మండలంలోని అన్ని యాజమాన్యాల పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. ఈ నిర్ణయం జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు తీసుకున్నట్టు మండల విద్యా అధికారి తెలిపారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సీఆర్‌పీలు ఈ విషయాన్ని గమనించి విద్యార్థులు పాఠశాలలకు రాకుండా తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగే, పాఠశాలలలో ఉన్న మెటీరియల్ భద్రంగా ఉంచి, అవసరమైతే తాళాలు ఎమ్మార్వో లేదా ఎంపీడీవోకు అప్పగించ వలసిందిగా ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు ఈ ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని, నిబంధనలు ఉల్లంఘించి పాఠశాలలు తెరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని విద్యాశాఖ అధికారులు హెచ్చరించారు.

## తుపాను సంసిద్ధతపై సమావేశం



దర్శి, మేజర్‌న్యూస్: మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు దర్శి మండల స్పెషల్ ఆఫీసర్, డిప్యూటీ కమిషనర్, కార్మికశాఖ అధికారి ఎ.గాయత్రిదేవి అధికారులతో సమావేశం నిర్వహించారు. దర్శి మండలంలోని మండల స్థాయి అధికారులతో ముంతా తుఫాను సంసిద్ధతపై సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో దర్శి ఎంపీడీవో కల్పన, దర్శి మున్సిపల్ కమిషనర్ మహేష్, డిప్యూటీ ఎంపీడీవో సుధాకర్, మండల వ్యవసాయ అధికారి కే.రాధ, ఎంఈఓ రమాదేవి, మండల విద్యుత్ శాఖ ఏఈ సచ్చన్ కుమార్, రెవిన్యూ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే ముత్తుముల

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ సీతారామ కళ్యాణ మండపంలో మండలంలోని దొడ్డంపల్లె గ్రామానికి చెందిన సంగని జయరామిరెడ్డి కుమారుడు సంజీవరాయునిపేట సొసైటీ బ్యాంక్ డైరెక్టర్ చి.ప్రతాప్ రెడ్డి, సాయి శృతిలకు జరిగిన వివాహా కార్యక్రమంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# పేద వర్గాలకు ఆసరా సీఎం రిలీఫ్ ఫండ్: ఎమ్మెల్యే ఆనందబాబు

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: గత 16 నెలల కూటమి ప్రభుత్వ పాలనలో, ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ప్రభుత్వం విశేష సహాయం అందిస్తుందని ఎమ్మెల్యే ఆనందబాబు అన్నారు.ఆదివారం మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని వ్యవసాయ మార్కెట్ యార్డులో భట్టిప్రోలు కొల్లూరు మండలాలకు చెందిన పలువురు వ్యక్తులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే ఆనందబాబు అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వేమూరు నియోజకవర్గంలోని ప్రజలకు ఇప్పట వరకు మొత్తం రూ 5.1 కోట్ల నిధులు మంజూరయ్యాయన్నారు.ఇది ప్రజల ఆరోగ్యంపై కూటమి ప్రభుత్వ కట్టుబాటుకు నిదర్శనం అన్నారు. మండలాల వారీగా అందిన సహాయం చుండూరు మండలంలో రూ 1,09, 52,005లు, అమృతలూరు మండలంలో రూ 1,03,96, 191లు, వేమూరు మండలం లో రూ 90,11,068లు కొల్లూరు మండలంలో రూ 97,10, 856లు, భట్టిప్రోలు మం డలంలో రూ 1,17,28, 019లన్నారు.ఈ సందర్భంగా భట్టిప్రోలు కొల్లూరు మండలాలకు చెందిన 25 మందికి నూతనంగా మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే అందించారు.ఐదు మండలాల పరిధిలోమొత్తం లబ్ధిదారులు 677 మంది అని ఆయన పేర్కొన్నారు. ప్రజా సేవలో మనమంతా భాగస్వాములం కావాలన్నారు.ప్రతి గ్రామం,ప్రతి మండలంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు,ప్రజా ప్రతినిధులుఈ సమాచారం ప్రజలకు తెలియ చెప్పాలన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూ నుగుంట్ల సాయిబాబా, భట్టిప్రోలు,కొల్లూరు మండల పార్టీ అధ్యక్షులు వాకా ఆనంద శేషుబాబు, మైనేని మురళీకృష్ణ,రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ మోటూరు పుణ్య శ్రీనివాసరావు,డాక్టర్ కనగాల మధుసూదన్ ప్రసాద్,మాచర్ల నాగరాజు,డొక్కు శ్రీనివాసరావు,ఎడ్ల జయసిలరావు,కాట్రగడ్డ నాగమల్లేశ్వరరావు పలువురు తెలుగుదేశం,జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసిపి వీడి 25 కుటుంబాలు టిడిపిలో చేరిక



కనిగిరి, మేజర్‌న్యూస్: భవిష్యత్ తరాల కోసం అందరం కష్టపడి పనిచేసి అభివృద్ధి చేసుకుందామని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక అమరావతి గ్రౌండ్‌లో పిసిపల్లి మండలం చింతగుంపల్లి పంచాయితీ సర్పంచ్ దుంపా సంపూర్ణ తోపాటు 25 కుటుంబాలు వైసీపి వీడి ఎమ్యెల్యే ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. వైసీపి వీడి టిడిపిలో చేరిన వారికి ఎమ్యెల్యే పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కనిగిరి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగిందని సర్పంచ్ దుంపా సర్పంచ్ తెలిపారు. ఈ సంధర్భంగా ఎమ్యెల్యే మాట్లాడుతూ రాష్ట్రం ఆర్ధిక పరిస్థితుల్లో ఉన్నపటికీ అభివృద్ధి, సంక్షేమం దిశగా కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నదని అన్నారు. రాష్ట్రంలో విద్య, వైద్యం, రహదారులు అభివృద్ధి, పరిశ్రమల స్థాపనకు చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసిపల్లి మండల పార్టీ అధ్యక్షులు వేమూరి రామయ్య తదితరులు ఉన్నారు.

# మొంథాను ఎదుర్కొనేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలి

సూర్య ప్రతినిధి బాపట్ల

ఈ నెల 27 నుండి బంగాళాఖాతంలో ఏర్పడుతున్న మోంతా తుఫాను ప్రభావం వల్ల ఎలాంటి ప్రాణ,ఆస్తి నష్టం జరగకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు.ఆదివారం ఉదయం జిల్లా కలెక్టరేట్ లోని న్యూ వీడియో కాన్ఫరెన్స్ హల్ నందు ఏర్పాటు చేసిన కమ్యాండ్ కంట్రోల్ రూమ్ నుండి డి ఆర్ ఓ గంగాధర్ గౌడ్ తో కలసి రెవిన్యూ, పౌర సరాఫరాల,విద్యుత్, ఆర్ &%బి,పంచాయతీ రాజ్, వ్యవసాయ, వైద్య ఆరోగ్య శాఖల జిల్లా అధికారులతో జిల్లా లో మోంతా తుఫాన్ ను ఎదుర్కొనేందుకు తీసుకోవలసిన ముందస్తు చర్యల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల



27 నుండి బంగాళాఖాతంలో ఏర్పడుతున్న మోంతా తుఫాను వల్ల జిల్లా లోఎక్కడ కూడా ప్రాణ,ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తుఫాన్ ప్రభావం సమయంలో ప్రజలకు సురక్షిత ప్రాంతాలకు తరలించి వారికి అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. అన్ని సెంటర్లు రాత్రి (ఆదివారం) 8 గంటలలోగా చెక్ లిస్ట్ ప్రకారం పూర్తిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామంలో మురికినీటి నిల్వ వల్ల అంటూ వ్యాధులు వ్యాప్తి చెందకుండా బ్లీచింగ్ పౌడర్, హైపోక్లోరైట్ ద్రావణం చేయాలన్నారు. జిల్లాలో పోలీసు, ఎన్ డి ఆర్ ఎఫ్ (NDRF) బృందం ఎస్ డి ఆర్ ఎఫ్ (SDRF) బృందాన్ని సిద్ధంగా ఉండాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ హల్ నందు డి యం & హెచ్ ఓ,డాక్టర్ విజయమ్మ,డి ఈ ఓ.పురుషోత్తం, డ్వామా పిడి విజయలక్ష్మి, GSWS కోఆర్డినేటర్ యశ్వంత్ డి ఎల్ డి ఓ విజయలక్ష్మి మహిళా సంక్షేమ శాఖ పిడి రాధా మాధవి వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 'పదవులు అలంకరణకు కాదు- సేవ ముఖ్యం'

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: యర్రగొండపాలెం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. పార్టీ పునర్వ్యవస్థీకరణలో భాగంగా ఐదు మండలాలకు కొత్త అధ్యక్షులను నియమిస్తూ పార్టీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకు యర్రగొండపాలెం మండల టిడిపి అధ్యక్షుడిగా చిట్యాల వెంగళరెడ్డి, పుల్లలచెరువు మండల అధ్యక్షుడిగా పోట్ల గోవిందు, దోర్నాల మండల అధ్యక్షుడిగా షేక్ మాబు, త్రిపురాంతకం మండల అధ్యక్షుడిగా మేకల వలరాజు యాదవ్, పెద్దారవీడు మండల అధ్యక్షుడిగా మెట్టు శ్రీనివాసరెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ పదవులు అలంకరణ కోసం కావు సేవా దృక్పథంతో పనిచేయడమే నిజమైన నాయకత్వం. గ్రామ స్థాయిలో పార్టీని బలోపేతం చేయడం మనందరి బాధ్యత అని అన్నారు. రాబోయే పంచాయతీ ఎన్నికల దృష్ట్యా నాయకులు కార్యకర్తలతో ప్రజల్లోకి వెళ్లి కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను



వివరించాలని సూచించారు. కూటమి ప్రభుత్వం ప్రారంభించిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజల్లో విపరీతమైన ఆదరణ పొందాయి. పథకాల ఫలితాలను ఇంటింటికీ చాటి చెప్పలన్నారు. గ్రామం, ప్రతి బూత్ టిడిపి శక్తికేంద్రంగా మారాలని ఎరిక్షన్ బాబు అన్నారు. కొత్తగా నియమితులైన అధ్యక్షులు మాట్లాడుతూ ఇంచార్జి పార్టీ అధిష్ఠానం నమ్మకం ఉంచి ఇచ్చిన బాధ్యతలను నెర వేర్చుతాం. రాబో యే ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపిస్తాం' అని హామీ ఇచ్చారు.

**పంచాయితీ ఎన్నికల్లో టిడిపి విజయమే ధ్యేయం**

రాబోయే పంచాయితీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ప్రతి గ్రామంలో గెలిపించి, నియోజకవర్గాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నంబరు 1 నియోజకవర్గంగా నిలపాలని పార్టీ నాయకులు సంకల్పించారు. ఈ సందర్భంలో ఐదు మండలాల నూతన అధ్యక్షులతో జరిగిన సమావేశంలో నాయకులు పార్టీ బలపరచడం, గ్రామ స్థాయిలో బూత్ కమిటీలను చురుకుగా పనిచేయించడం వంటి అంశాలపై సూచనలు ఇచ్చారు. నియోజకవర్గం పసుపు రంగు సర్పంచులతో నిండిపోవాలనే లక్ష్యంతో ప్రతి కార్యకర్త కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ప్రజలతో సన్నిహితంగా ఉండి గత ప్రభుత్వ వైఫల్యాలను గుర్తుచేస్తూ, తెలుగుదేశం పార్టీ పాలనలో సాధించిన అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.నాయకులు మాట్లాడుతూ, గ్రామ గ్రామాన ప్రజల విశ్వాసం పార్టీ పట్ల మరింత పెరుగుతోందని, ఈ ఉత్సాహాన్ని విజయంగా మలచుకోవాల్సిన సమయం ఇదేనని అన్నారు. పసుపు జెండా ప్రతి పంచాయితీ భవనం మీద ఎగురవేయాలనే లక్ష్యంతో పార్టీ శ్రేణులు సిద్ధమవుతున్నాయని తెలిపారు.

## సృజన సాహిత్య సమావేశం

అద్దంకి, మేజర్‌న్యూస్: స్థానిక కాళికాసమేత కమతేశ్వరస్వామివారి ఆలయంలో ఆర్.రాఘవరెడ్డి అధ్యక్షతన సృజన సాహిత్య సమావేశం జరిగింది. కుందుర్తి స్వరాజ్య పద్మజ అలవోకగా రచన చేస్తారని, వారి శైలి పఠితలను ఆకట్టుకుంటుందని రాఘవరెడ్డి అన్నారు. కొల్లా భువనేశ్వరి జ్యోతిప్రజ్వలన చేశాక మాట్లాడుతూ పద్మజ చెల్లెలు, ఈ సభకు ఆత్మీయ అతిథి, ప్రముఖ కవయిత్రి వసుధారాణి ప్రకృతి ప్రేమికురాలిగా అనుభూతి ప్రధానమైన కవితలు రచిస్తారని అన్నారు. కుందుర్తి స్వరాజ్య పద్మజ 'పంకజం పదనిసల 'ను సమీక్షిస్తూ డి.వి.యం.సత్యనారాయణ 'పంకజం' పాత్ర తెలుగువారి అభిమాన పాత్రల లిస్టులోకి చేరిపోయిందని అన్నారు. ఆ రచన చదువుతున్నంతసేపు కాలం ఎలా



గడిచిపోయిందో తెలియలేదన్నారు. మిధునం సినిమా వృద్ధ దంపతుల సరదాసరదా తగాదాలను తెరకెక్కిస్తే ఆ స్ఫూర్తితో 'వార్ అండ్ పీస్ ' రచన చేసిన పద్మజ అలాంటి బుల్లిబుల్లి గిల్లికజ్జాలను రసరమ్యమైన కథనాత్మక శైలిలో రచించి తెలుగు కథకు ఓ అందమైన కథల దండ గుచ్చి ఇచ్చారని పాలపర్తి జ్యోతిష్మతి అన్నారు. పద్మజ చెల్లెలు కవయిత్రి వసుధారాణి మాట్లాడుతూ మా అక్కయ్య పంకజం పదనిసలను కరోనా సమయంలో వినిపించేదని, నాకు ఇష్టమైన రచనలలో అక్కయ్య కథలు నిలుస్తాయని అన్నారు.ఈ సాహిత్య కార్యక్రమంలో కథారచయిత్రి కుందుర్తి స్వరాజ్య పద్మజను అభినందిస్తూ కె.అనిలకుమారసూరి, అన్నమనేని వెంకట్రావు, నారాయణం బాలసుబ్రహ్మణ్యం, గాడేపల్లి దివాకరదత్ లఘు ప్రసంగాలు చేశారు. స్వరాజ్య పద్మజ, రామకృష్ణ దంపతులను సృజన అధ్యక్ష కార్యదర్శులు, సృజన కార్యవర్గ సభ్యులు సంకా బాబు, మలాది శ్రీనివాసరావు, షేక్ మహమ్మద్ రఫి, ఇలపావులూరి శేషతల్పశాయి, లక్కరాజు శ్రీనివాసరావు, అద్దంకి లేవి ప్రసాద్ సత్కరించారు. కవయిత్రి వసుధా రాణిని కూడా సృజన సత్కరించింది. ఈ కార్యక్రమంలో విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, చెన్నుపాటి రామాంజనేయులు, పాటిబండ్ల శ్రీమన్నారాయణ, చుండూరి మురళీ సుధాకరరావు, నిమ్మరాజు నాగేశ్వరరావు, కే.వీ.మారు తీరావు, గార్లపాటి రామకృష్ణరావు, మన్నం త్రిమూర్తులు, కాటూరి నరసయ్య, పసుమర్తి కోటయ్య, షేక్ మస్తాన్, మారం కోటేశ్వరరావు, వర్యం సీతారామశాస్త్రి, గోవాడ శ్రీకాంత్, సాహితీ అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com



# త్వరగా పనులు పూర్తి చేయాలి

పాత రిమ్స్‌లో ఆర్‌టిజిఎస్ భవన్‌ను పరిశీలించిన కలెక్టర్ రాజాబాబు



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు పాత రిమ్స్ ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న ఆర్‌టిజిఎస్ (రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ) భవనాన్ని ఆదివారం ఉదయం జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల కృష్ణతో కలిసి పరిశీలించారు. జరుగుచున్న పనుల వివరాలు, ఎప్పటికి పూర్తి అవుతాయి తదితర వివరాలను సంబంధిత నిర్మాణ సంస్థ కాంట్రాక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. త్వరగా పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఈసందర్భంగా జిల్లా కలెక్టర్, నిర్మాణ సంస్థ కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా రెవెన్యు అధికారి పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మీ అమ్మవారికి విశేషాలంకరణ



దర్శి, మేజర్‌న్యూస్: శ్రీలక్ష్మీ అమ్మవారికి వివిధ రకాల పూలతో విశేషాలంకరణ చేశారు. శ్రీ నిదానంపాటి శ్రీ లక్ష్మీ అమ్మవారికి భక్తులు వివిధ రకాల పూలతో భక్తులు అలంకరింప జేశారు. దేవాలయాన్ని వివిధ రకాల పూలతో శోభాయమానంగా అలంకరింపజేశారు. బరిసికి చెందిన అమ్మవారు భక్తుడు కట్టకోట హరీష్ ప్రతి ఆదివారం శ్రీ నిదానంపాటి శ్రీ లక్ష్మీ అమ్మవారిని వివిధ రకాల పూలతో శోభాయమానంగా అలంకరింప చేస్తుంటాడు.

## తీరంలో పోలీసులు అలెర్ట్

సముద్ర వేటకు వెళ్లొద్దంటూ మత్స్యకారులకు హెచ్చరిక



ఒంగోలు, మేజర్‌న్యూస్ : వాతావరణ శాఖ జారీ చేసిన మొంథా తుఫాన్ హెచ్చరిక నేపథ్యంలో నాగులుప్పలపాడు మండలంలోని సముద్ర తీర ప్రాంత ప్రజలకు చాపలు వేట నిమిత్తం వెళ్లే వారికి పోలీసులు పలు సూచనలు చేశారు. ప్రస్తుతం ఉన్న సముద్ర పరిస్థితి దృష్ట్యా ఎవరూ కూడా సముద్రంలోనికి వెళ్ళటానికి అనుమతి లేదు, అదే విధంగా సముద్ర వేటకు వెళ్లిన వారు తిరిగి రావలసిందిగా తెలిపారు. అదేవిధంగా కమ్యూనికేషన్ సాఫీగా జరగటానికి పోలీస్ వారి వీహెచ్ఎఫ్ సెట్‌ని కనపర్తి గ్రామం నందు గల తుఫాన్ షెల్టర్ నందు ఏర్పాటుచేశారు. దీని ద్వారా కమ్యూనికేషన్ అనేది ఒంగోలు హెడ్ క్వార్టర్స్‌తో ఎటువంటి పరిస్థితుల్లోనైనా సాఫీగా జరగడానికి ఆస్కారం ఉంది. ఒంగోలు రూరల్ సిఐ ఎన్. శ్రీకాంత్ బాబు నాగులుప్పలపాడు మండలం కనపర్తి గ్రామంలోని మత్స్యకారులతో సమావేశమై తుఫాను సందర్భంగా వారు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలిపారు. అదేవిధంగా రేపు కార్తీక సోమవారం సముద్రంలో ప్రస్తుతం ఉన్న పరిస్థితుల దృష్ట్యా భక్తులు ఎవరూ కూడా సముద్ర స్నానాలు నిమిత్తం రావద్దని సూచించారు. ఈ సమావేశంలో నాగులుప్పలపాడు ఎస్సై షేక్ రజియా సుల్తానా, సిబ్బంది పాల్గొన్నారు.

## సముద్ర తీర ప్రాంతాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మొంథా తుఫాను వల్ల ప్రభావితం అయ్యే ప్రాంతాల్లో తీసుకోవలసిన జాగ్ర త్తల గురించి నెల్లూరు జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల పోలీసు అధికారులకు ఆదివారం సలహాలు సూచనలు ఇచ్చారు. సముద్ర తీర ప్రాంతాల్లో మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లనివ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా మండలంలోని కరేడు సముద్ర తీర ప్రాంతాన్ని, మన్నేరును ఆమె పరిశీలించారు. ఎస్పీ వెంట కందుకూరు డిఎస్పి బాలసుబ్రమణ్యం, సిఐ అన్వర్ బాషా, ఎస్ఐ అంకమ్మ ఉన్నారు.

## తుపాను పట్ల అప్రమత్తంగా ప్రజలు ఉండాలి

మండల స్పెషల్ ఆఫీసర్ సీఐ హెచ్.శ్రీనివాసులు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లాలో మంతా తుఫాను వలన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్తలు తీసుకొనుట పారిశుద్యంపై తగు చర్యల గురించి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల స్పెషల్ ఆఫీసర్ సీఐ హెచ్.శ్రీనివాసులు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని కోరారు. పిడి ఏపీ ఎమ్ఐపి శ్రీనివాసులు, తహసీల్దార్ లక్ష్మీ నారాయణ, యంపిడిఓ ఎమ్.శ్రీదేవి ఎంపీడీవో డిప్యూటీ యంపిడిఓ ఆర్.జనార్ధన్, మండల స్థాయి అధికారులు, పంచాయితీ కార్యదర్శులు, గ్రామ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టణ తెలుగుయువత అధ్యక్షుడిగా తోట చిన్నా నియామకం



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్‌పురం పట్టణ తెలుగుయువత అధ్యక్షుడుగా యువనేత తోటవెంకటరావు (చిన్నా)ను నియమించారు. కనిగిరి ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి సూచనలతో ఆదివారం మండల టిడిపి కార్యాలయంలో టిడిపి అధ్యక్షుడు బొబ్బూరిరమేష్ పట్టణ అధ్యక్షుడుగా తోటచిన్నాను ప్రకటించారు. ఈ సందర్భంగా పలువురు మండల టిడిపి నాయకులు అభిమానులు తోటచిన్నాను సత్కరించి అభినందనలు తెలిపారు. తోట చిన్నా గతంలో పట్టణ టిడిపి అధ్యక్షుడుగా సోషల్ మీడియా ప్రతినిధిగా పనిచేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడుగా నియమితులైన తోటచిన్నా మాట్లాడుతూ పట్టణంలో టిడిపిని తిరుగులేని శక్తిగా తయారు చేయ డానికి తనవంతు కృషిచేస్తానని అదేవిధంగా మండల సీనియర్ నాయకులు సలహాలు సూచనలు పాటించి ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి చేస్తున్నకృషి అదేవిధంగా రాష్ట్రంలో టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై విస్తృతంగా ప్రచారంచేసి పట్టణంలో అన్నివర్గాలకు టిడిపి అభిమానులను సమన్వయం చేసుకుని టిడిపి అభివృద్ధికి నిరంతరం కృషిచేస్తానని తనకు పట్టణ అధ్యక్షుడుగా నియ మించినందుకు ఎమ్మెల్యే ఉగ్రన్నకు, మండల పట్టణ నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చిన్నా అన్నారు.

## నేడు జిల్లా పోలీసు 'మీకోసం' రద్దు

– జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : మొంథా తుఫాన్ నేపథ్యంలో వాతావరణ శాఖ జారీ చేసిన హెచ్చరికలను దృష్టిలో ఉంచుకుని జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించే 'మీకోసం' కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేయడం జరిగిందని ప్రకాశం జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 27 నుండి 29 వరకు భారీ వర్షాలతో పాటు ఈదురు గాలులు వీచే అవకాశం ఉన్నందున, జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ తెలిపారు.

# మొంథాను ఎదుర్కొనేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలి


ప్రత్యేక అధికారి వేణుగోపాల్‌రెడ్డి



సూర్య ప్రతినిధి బాపట్ల: ఈ నెల 27 నుండి బంగాళాఖాతంలో ఏర్పడుతున్న మొంతా తుఫాను ప్రభావం వల్ల ఎలాంటి ప్రాణ,ఆస్తి నష్టం జరగ కుండా అధికారులు ముందస్తు చర్యలు తీసు కోవాలని ప్రత్యేకఅధికారి వేణుగోపాల్‌రెడ్డి తెలి పారు. ఆదివారం ఉదయం జిల్లా కలెక్టరేట్ లోని న్యూవీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ఏర్పాటు చేసిన కమ్యాండ్ కంట్రోల్ రూమ్ నందు మొంథా తుఫాన్ నేపథ్యంలో జిల్లాకు రాష్ట్ర ప్రభుత్వం నియ మించిన ప్రత్యేక అధికారి వేణుగోపాల్ రెడ్డి,ఎస్పీ ఉమామహేశ్వర్,జాయింట్ కలెక్టర్ భావనతో కలిసి మొంతా తుఫాన్ నేపథ్యంలో జిల్లాలో తీసు కున్న ముందస్తు చర్యలు గురించి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 27 నుండి బంగాళాఖాతంలో ఏర్పడుతున్న మొంతా తుఫాను వల్ల జిల్లాలో ఎక్కడ కూడా ప్రాణ,ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసు కోవడం జరిగిందని తెలిపారు. తుఫాన్ ప్రభావం సమయంలో ప్రజలకు సురక్షిత ప్రాంతాలకు తరలించి వారికి అన్ని రకాల మౌలిక సదుపా యాలు కల్పించడం జరిగిందని అన్ని సెంటర్లు రాత్రి (ఆదివారం) 8గంటలలోగా చెక్ లిస్ట్ ప్రకారం మౌలిక సదుపాయాలు చేయడం జరిగిందని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టరేట్ ఏవో మల్లికార్జునరావు, డియం & హెచ్ ఓ,డాక్టర్ విజయమ్మ,డి ఈ ఓ.పురుషోత్తం, డ్వామా పిడి విజయలక్ష్మి, జిఎస్‌డబ్ల్యూఎస్ కోఆర్డినేటర్ యశ్వంత్ డి ఎల్ డి ఓ విజయలక్ష్మి మహిళా సంక్షేమ శాఖ పిడి రాధా మాధవి వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.


## ప్రతిభకు నిలువెత్తు నిదర్శనం వేణుగోపాల్

వేణు గోపాల్‌ను సన్మానించిన మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, మంత్రి తుమ్మల



ముండ్లమూరు మేజర్‌న్యూస్: నర్సరీ పెంపకం లో ప్రత్యేకపద్ధతి తో అందరి దృష్టి ఆకర్షించారు. వర్షం నీటి ని సంరక్షించి కొత్త పద్ధతి చూపారు వేణు గోపాల్. ఆదివారం శంషాబాద్ దగ్గర ముచ్చింతల్ లో ఉన్నటువంటి స్వర్ణభారతి ట్రస్ట్‌లో రైతునేస్తం పురస్కారాల ప్రధానం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు అందులో భాగంగా ప్రకాశం జిల్లా ముండ్లమురులో గల శ్రీ సాయిబాబా వెజిటబుల్ నర్సరీ అధినేత నల్లబోతు వేణుగోపాల్‌ను నర్సరి రంగములో ఆయన అవలంబిస్తున్న ఆధునిక విధానాలను గుర్తించిన అవార్డుల ఎంపిక కమిటీ రైతునేస్తం పురస్కారం భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు చేతుల మీదుగా రైతునేస్తం అవార్డును అందజేసి నల్లబోతు వేణుగోపాల్ ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడుతూ వేణుగోపాల్ నర్సరీ రంగం లో నూతన ఆవిష్కరణలను ఆవిర్భావించాడు అన్నారు,వారి కుటుంబాన్ని సాదరంగా ఆహ్వానించి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు దుశ్శాలువాతో సత్కరించారు. రైతునేస్తం ఫౌండేషన్ చైర్మన్ పద్మశ్రీ యడ్లపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతు నర్సరీలో వివిధ రకాల కూరగాయలు నార్లు అధునాతన విధానంలో పెంచడంతోబాటు వర్షపునీరు ఒడిసిపట్టడం వాటిని పంటలకు వినియోగించడం తమను గొప్పగా ఆకర్షించింది అన్నారు యువ రైతు నల్లబోతు వేణుగోపాల్ ను నూతన ఆవిష్కరణ విభాగం లో రెండు తెలుగు రాష్ట్రాలు నుండి రైతునేస్తం అవార్డుకు ఎంపిక చేసి సత్కరించాము అన్నారు. ఈ కార్యక్రమం లో భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ముప్పవరపు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు హర్ష రైతునేస్తం ఫౌండేషన్, రైతునేస్తం పత్రిక సంపాదకుడు పద్మశ్రీ యడ్లపల్లి వెంకటేశ్వరరావు వివిధ విభాగాలలో అవార్డులు పొందిన రైతులు, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## నారకొండలో టిడిపి నాయకుల పూజలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని రెడ్డిగారికొత్తపల్లె గ్రామానికి సమీపంలోని నారకొండపై వెలసిన మహిమాన్వితమైన నారకొండ శ్రీధ్యాన నారాయణస్వామి దేవస్థానం నందు ఆదివారం మండల టిడిపి సీనియర్ నాయకులు మన్నేపల్లి శ్రీనివాసులు, పామూరు అయ్యప్పస్వామి దేవస్థానం చైర్మన్ గుత్తిరాజా, పలువురు నాయకులు ప్రత్యేక పూజలుచేశారు. ఈ సంద ర్భంగా స్వామివారిని దర్శించుకుని పూజలుచేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం సమీపంలోని నాగమునీంద్రస్వామి పుట్టవద్ద పూజలుచేశారు. ఈ సందర్భంగా నారకొండ దేవస్థానం అభివృద్ధి గురించి కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డికి దృష్టికి తీసుకువెళ్లి రహదారి సౌకర్యం ఇతర అభివృద్ధి పనులకు నిధులు మంజూరుకు కృషిచేస్తామని అదేవిధంగా దేవస్థానం అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని అన్నారు. ఈకార్యక్ర మంలో టిడిపి నాయకులు మన్నేపల్లి శ్రీనివాసులు, గుత్తి రాజా, గ్రంధి హేమ సుందరం, పాములపాటి నరసయ్య, కావిటి సుబ్బయ్య, రేనాటి వెంకటేశ్వర్లు, వరికూటి చిరంజీవి, పాలిశెట్టి సత్యం, పలువురు భక్తులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటికరణ సరికాదు

### – మండల వైసీపి అధ్యక్షులు కస్తూరిరెడ్డి

కనిగిరి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మండల వైయస్‌ఆర్‌సిపి అధ్యక్షులు మడతల కస్తూరి రెడ్డి ఆధ్వర్యంలో చీర్లదిన్నె గ్రామ పంచాయతీలోని పాతపాడు గ్రామంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు .ఈ సంధర్భంగా వైసీపి అధ్యక్షులు కస్తూరి రెడ్డి మాట్లాడుతూ మెడికల్ కాలేజీలను ప్రయివేటు పరం చేయాలని చూడడం సరికాదన్నారు. పేద ప్రజల కోసం వైద్య రంగం అభివృద్ధికి, వైద్య విద్యలో విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందని మెడికల్ కాలేజీలు నిర్మించారని అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల అవసరాలను గాలికి వదిలేసిందన్నారు. ఈకార్యక్రమంలో అట్ల రామచంద్రారెడ్డి, ఆవుల భాస్కర్ రెడ్డి, ద్వారసాల శేసిరెడ్డి, పిల్లి లక్ష్మీనారాయణ రెడ్డి,ఆవుల కృష్ణారెడ్డి, మార్తాల వెంకటేశ్వర రెడ్డి, ద్వారసాల చిన్న వెంకటరెడ్డి, మార్తాల రమణారెడ్డి, మార్తల రామిరెడ్డి, మార్తాల లక్ష్మిరెడ్డి, మార్తాల రమణారెడ్డి, కర్నాట వెంకటరెడ్డి, రామచంద్రపూ హైజాకు, చెన్నూరు అరుణ్, ముంగర ఆదాం, గోడ ఓబుల్ రెడ్డి, కొప్పర్తి జయరాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పరుగులు తీస్తున్న అభివృద్ధి, సంక్షేమం



**మొదటి పేజీ తరువాయి** ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా రూ.60 లక్షల విలువగల సిసి రోడ్ల పనులకు ఎమ్మెల్యే ఏలూరి శుభారంభం చేశారు. సౌకర్యవంతమైన రహదారులు గ్రామీణ జీవన విధానాన్ని మార్చుతాయని ఆయన పేర్కొన్నారు. రోడ్లు, డ్రెయిన్లు, విద్యుత్, తాగునీరు వంటి ప్రాథమిక వసతుల అభివృద్ధి ద్వారానే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.

**ప్రజా అవసరాలే ప్రాధాన్యం**

ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కారం దిశగా కృషి చేయడమే తన ప్రథమ ప్రాధాన్యత అని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. అభివృద్ధే– సంక్షేమ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంకల్ప అన్నారు.ప్రతి గ్రామం ప్రగతిపథంలో నడవాలి. అభివృద్ధి పరుగు పెట్టాలి. అందుకే అన్ని అభ్యున్నతికి కృషి చేస్తున్నాం" అని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు స్పష్టం చేశారు.

## 'సూర్య' వార్తకు స్పందన

– బాలుడి చికిత్సకు రూ.1,40,000లు ఆర్థిక సాయం

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: ఆదివారం 'సూర్య నేటి దినపత్రిక'లో 16 ఏళ్ల బాలుడికి చికిత్స కోసం 20 లక్షల ఆర్థిక సహాయం అనే శీర్షిక చూడడంతో మండల దాతలు రాగిపిండి సాయికి లక్ష 40 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.

## బీచ్‌లోకి ఎవరు ప్రవేశించకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు : ఎస్పీ




సూర్య ప్రతినిధి బాపట్ల: విపత్తు పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొని ఎటువంటి ప్రాణ నష్టం సంభవించకుండా ప్రజలకు భద్రత కల్పించేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం పూర్తి సిద్ధంగా ఉంది. జిల్లా ఎస్పీ శ్రీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు వాతావరణ శాఖ ఇచిన తుఫాన్ హెచ్చరికలను దృష్టిలో ఉంచుకుని ఆదివారం జిల్లా పరిధిలోని సముద్రతీర ప్రవేశ మార్గాలను జిల్లా పోలీస్ అధికారులు మూసివేశారు. ఫ్లెక్సీల ఏర్పాటు చేసి తుఫాను కారణంగా తాత్కాలికంగా తీరాలు మూసివేయబడినట్టు ప్రజలకు తెలియజేశారు. లైఫ్ బాయ్, లైఫ్ జాకెట్, రోప్, కట్టర్, జెసిబి, క్రేన్, ట్రాక్టర్ లను జిల్లా పోలీస్ అధికారులు వారి పరిధిలో సిద్ధంగా ఉంచారు. గాలుల తీవ్రత వల్ల హోర్డింగ్స్ పడిపోవడం వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశం ఉండడంతో ముందస్తు చర్యలలో భాగంగా గ్రామ పంచాయతి, మున్సిపల్ అధికారుల సహకారంతో వాటిని తొలగిస్తున్నారు. ఈదురుగాలులతో స్తంభాలు, చెట్లు విరిగి పడితే రహదారి మార్గాలను క్లియర్ చేసి, ట్రాఫిక్ సవ్యంగా కొనసాగించేందుకు డోజర్లు, జెసిబిలు, క్రేన్‌లు, కట్టర్లు సిద్ధంగా ఉంచారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయడానికి హ్యాండ్ మైకులు సిద్ధం చేసుకున్నారు. ఇతర శాఖలతో సమన్వయం చేసుకుంటూ ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించేందుకు పోలీస్ శాఖను జిల్లా ఎస్పీ గారు సంసిద్ధం చేశారు. విపత్తు పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొని జిల్లా ప్రజలకు మెరుగైన భద్రత కల్పించేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం సన్నద్ధంగా ఉంది. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేసి పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ శాఖ నుండి తక్షణ సహాయం పొందేందుకు కమాండ్ కంట్రోల్ నంబర్ 8333813228ను ఏర్పాటు చేశారు.

## ఆక్రమించి.. అమ్ముకున్నారు!!





**మొదటి పేజీ తరువాయి** అక్రమ వెంచర్‌లోని ప్లాట్లను ప్రజలకు అంటగట్టారు. దీంతో అనేకమంది బాధితులు ఇప్పుడు తమ ప్లాట్ల పరిస్థితి ఏంటని గగ్గోలు పెడుతున్నారు. ఈ ప్రాంతంలోని సర్వే నెంబర్ లు 832/2 123456 మొత్తం, 892 మొత్తం, 851 లో 2ఏ1, 2, 852లో 1, 2, 24 ఎకరాలలోని రియల్ ఎస్టేట్ ప్లాట్‌లలో అక్రమాలు చోటు చేసుకున్నాయి. ఈ భూములు ప్లాట్లపై కమిటీని వేసి రీసర్వే ద్వారా ఇందులో ఉన్న ప్రభుత్వ భూములు స్వాధీనం చేసుకోవాలని ఇప్పటికే స్థానికులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు.

**సాగర్ కాలువ భూములు మాయం**

దర్శి లంకోజనపల్లి రోడ్డులో సాగర్ కాలువకు సంబంధించిన సిఫేజ్ భూములను సైతం రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమించి ప్లాట్లు చేసేశారు. సాగర్ కాల్వకు 100 మీటర్ల వరకు బఫర్ జోన్‌గా ఈ భూమి ఉండగా ఈ భూమికి ఆనుకొని ఉన్న భూములను కొనుగోలు చేసి సాగర్ కాల్వ భూములు కూడా కలిపి ప్లాట్లు వేసి విక్రయించారు. గత వైసిపి ప్రభుత్వంలో ఈ వ్యవహారంపై పెద్ద దుమారం రేగినా, అధికారులు ఆక్షేపణలు తెలిపినా నాటి వైసిపి నాయకులు అధికారులకు మామూళ్ళు భారీగా ఇవ్వటంతో సాగర్ కాలువ భూములను సైతం రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్లాట్లు వేసి అమ్ముకున్నారు.


**ప్రభుత్వ ఆదాయానికి గండి**

ప్రతి వెంచర్లో ప్రభుత్వానికి ఇవ్వవలసిన ఇవ్వవలసిన 10% భూమిని ఇవ్వకుండా మొదట ఒక రెండు ఎకరాలతో ప్రారంభించి దాని అప్రూవల్‌తో పాటు పక్కపక్కన కొనుగోలు చేస్తూ 27 ఎకరాల వరకు విస్తరించి ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయాన్ని గండి కొడుతూ గత ప్రభుత్వంలో వైసీపీలోకి మారి ప్రభుత్వం ఎటు వస్తే అటు మారుతూ వచ్చారు9. ఆదాయానికి గండి కొడుతూ ఇదేమిటి అని అడిగిన అధికారులకు మామూళ్లు ఇస్తూ వెంచర్ల ప్లాట్లు యథేచ్ఛగా అమ్ముకుంటున్నారు. పుల్లారెడ్డి వెంచర్లు సాగర కాలువకు అనుకొని 100 అడుగుల భూమిని ఆక్రమించి ఒక ఎకరా అని కబ్జా చేసి ఫ్లాట్లుగా చేసి ఇల్లు కట్టి యథేచ్ఛగా అమ్ముకుంటున్నారు. అధికారులు మామూళ్ల మత్తులో ఉండి చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారు. ప్రదీప్ వెంచర్లో 70 శాతం భూమి సాగర కాలు కిందకే వస్తుందని ఎన్ఎస్‌పి అధికారులు చెప్పినప్పటికీ గత ప్రభుత్వంలో బడా నాయకులతో చెప్పించి వాళ్ళ నోళ్లు మూయించి ప్లాట్ లు అమ్ముకున్నారు.

**సమగ్ర విచారణ అవసరం**

దర్శి లోని లంకోజనపల్లి రోడ్డులో జరిగిన భూ అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. సాగర్ కాలువ భూములను రీ సర్వే చేసి ఆక్రమించిన భూములను స్వాధీనం చేసుకోవాలంటున్నారు. ఇందుకు ప్రభుత్వం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని స్థానికులు అంటున్నారు.

## రానున్న మూడు రోజులు భారీ వర్షాలు



**మొదటి పేజీ తరువాయి** ముందస్తు జాగ్రత్తలు పటిష్టంగా చేపట్టాలన్నారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అన్నీ శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండి మొంథా తుఫాన్ ను ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా ఉండాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రత్యేక అధికారి కోన శశిధర్ మీడియా తో మాట్లాడుతూ 'మొంథా' తుపాను ముప్పు ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం సర్వ సన్నద్ధంగా ఉందన్నారు. 'మొంథా' తుపాను నేపధ్యంలో ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి జిల్లాకు ఒక సీనియర్ అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించడం జరిగిందన్నారు. ఈ 'మొంథా' తుపాను 28వ తేదీ రాత్రి మచిలీపట్నం – కాకినాడ మధ్యన తీరం దాటుతుందని వాతావరణ శాఖ అంచనా అని తెలిపారు. మత్స్యకారులు ఎవరైనా చేపల వేటకు సముద్రంలోని వెళ్ళారా లేదా అని సమీక్షించు కోవడం జరిగిందని, జిల్లాలో ఎవరు సముద్రంలోని వెళ్లలేదని అందరు సురక్షితంగా ఉన్నారని అధికారులు చెప్పడం జరిగి ందని తెలిపారు. తొలుత మొంథా తుఫాన్ నేపధ్యం లో తుఫాన్‌కు ముందు, తుఫన్ సమయంలో, తుఫాన్ తరువాత శాఖల వారీగా చేపట్టవల్సిన చర్యలపై రూపొందించిన యాక్షన్ ప్లాన్‌ను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు, ప్రత్యేక అధికారికి సమగ్రంగా వివరించారు. ఈ సమావేశంలో ఈ సమీక్షా సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ మద్యం నిర్మూలనే కూటమి ప్రభుత్వ లక్ష్యం



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: కల్తీ మద్యం ఘటనలకు అడ్డుకట్ట వేయడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎక్సైజ్ అధికారి గూడూరి ఎరిక్షన్ బాబు తెలిపారు. పుల్లలచెరువు, యర్రగొండపాలెం మండలాలలో ఆదివారం నిర్వహించిన 'సురక్ష' మొబైల్ యాప్ అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గూడూరి ఎరిక్షన్ బాబు, "ప్రజల ఆరోగ్య రక్షణ కోసం కల్తీ మద్యం తయారీ, రవాణా, విక్రయాలపై ప్రభుత్వం జీరో టాలరెన్స్ విధానాన్ని అనుసరిస్తోంది. ప్రతి సీసా వివరాలు సురక్ష యాప్‌లో నమోదు అయ్యేలా చర్యలు చేపట్టాం. ఎవరు కల్తీ మద్యం విక్రయించేందుకు ప్రయత్నించినా, వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తరువాత ఆయన ఎక్సైజ్ అధికారులతో కలిసి యర్రగొండపాలెం, పుల్లలచెరువు గ్రామాలలోని మద్యం దుకాణాలను సందర్శించారు. లైసెన్సు దారులు సురక్ష యాప్ ద్వారా సీసాలను స్కాన్ చేసి విక్రయిస్తున్నారా, యాప్‌లో వివ రాలు సరిగా నమోదవుతున్నాయా అని స్వయంగా పరిశీలించారు. మద్యం కొను గోలు చేసే వినియోగదారులు కూడా సురక్ష యాప్ వినియోగించి అసలైన మద్యం సీసాలను గుర్తించాలన్నారు. ప్రజల సహకారంతోనే కల్తీ మద్యం నిర్మూలన సాధ్యమవుతుందని గూడూరి ఎరిక్షన్ బాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## తుపాను షెల్టర్‌ను పరిశీలించిన జేసి

ఉలవపాడు, మేజర్‌న్యూస్: స్థానిక తహశీల్దారు కార్యాలయంలో మొంథా తుఫానుపై జిల్లా జాయింట్ కలెక్టర్ యం.వెంకటేశ్వర్లు అధికారులతో ఆదివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ మన్నేటికోట తిరుపతికుంట సంఘాన్ని,వారికి ఏర్పాటు చేసిన తుఫాను సహాయక శిబిరాన్ని పరిశీలించారు. ఆయన వెంట కందుకూరు సబ్ కలెక్టర్ హిమ వంశీ, తహశీల్దారు శ్రీనివాసులు ఉన్నారు.



## గ్రంథాలయంలో 'చదవడం నాకిష్టం'

టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక శాఖ గ్రంథాలలో ఆదివారం చదవటం నాకిష్టం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామంలోని విద్యార్థిని విద్యార్థులు పాల్గొని వారికి ఇష్టమైన దినపత్రికలు, పక్ష పత్రికలు వార పత్రికలు చదువుకుని జ్ఞానం సంపాదించుకున్నట్లు గ్రంథాలయ నిర్వాహకులు గుమ్మడి వర్ధన్ రాజు తెలిపారు. గ్రామంలోని సదువుకున్న విద్యార్థిని విద్యార్థులు ప్రతి ఒక్కరు గ్రంథాలయాన్ని సద్విని చేసుకొని అభివృద్ధి చెందాలని వర్ధన రాజు తెలిపారు.



## 100 మందికి ఉచిత గుండె వైద్య పరీక్షలు

కర్లపాలెం, మేజర్‌న్యూస్: ఆహార నియమాలు పాటిస్తూ బిపి షుగర్ అదుపులో ఉండడం ద్వారా గుండె జబ్బులు రాకుండా చేసుకోవచ్చని అష్టర్ రమేష్ హాస్పిటల్ గుండె వైద్యులు వివేక్ వీరంరెడ్డి అన్నారు.కర్లపాలెం వాసవి ఆర్యవైశ్య కల్యాణ మండపంలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ,ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అష్టర్ రమేష్ వైద్యులు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్లు వివేక్ వీరంరెడ్డి, విజయ్,బానుతేజ,దీప్తి లు పాల్గొని 100 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మానవతా స్వచ్ఛంద సంస్థ ప్రెసిడెంట్ తునుగుంట్ల వెంకట సుబ్బారావు, మందపాటి పరమానందకుమార్, లలితబాబు, పెనుమెత్స నాగరాజు,బాలిజిరెడ్డి,శీలం శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## మండల టిడిపి పార్టీ కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవం





అద్దంకి, మేజర్‌న్యూస్: తెలుగు దేశం పార్టీ సంస్థాగత ఎన్నికలలో భాగంగా ఆదివారం అద్దంకిలోని పోతు రాజు గండిలో గల నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో జరిగిన తెదేపా నేతల సమావేశంలో మండల కార్యవర్గాన్ని పార్టీ శ్రేణులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా చిన్న కొత్తపల్లి గ్రామానికి చెందిన మానం మురళీ మోహన్ దాసు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడు కుంకుపాడు గ్రామానికి చెందిన గాలం.శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా చక్రాయపాలెంకు చెందిన గోగులమూడి రాజశే ఖర్, కోశాధికారిగా కొంగపాడు గ్రామానికి చెందిన గుడిపాటి శ్రీనివాసరావును ఎన్నుకున్నారు. ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా వడ్లమూడి జానకిరామయ్య, తోట గోపి, తన్నీరు కాసి శ్రీను, కార్యదర్శులుగా చందలూరి రామా ంజనేయులు, జినుగు కోటిరెడ్డి, మురుకుపూడి మరియదాసు లను ఎందుకు అవడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిక కాబడిన నేతలు మాట్లా డుతూ పార్టీకి ఇటు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారం చేస్తామ న్నారు. అలాగే తమ నియామకానికి సహకరిం చిన విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికు మార్ కు, మండలంలోని గ్రామాల నేతలకు కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీనారాయణస్వామి దేవస్థానంలో విశేషపూజలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం శ్రీనారాయణస్వామి దేవస్థానం నందు ఆదివారం విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామివారి అభిషేకం విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించిన మండపంలో నెలకొల్పి దేవస్థానం కార్యని ర్వాహణాధికారి శ్రీగిరిరాజు నరసింహ బాబు, ధర్మకర్త కొమ్మినేని చినఆదినారాయణ అధ్వర్యం లో దేవస్థానం ప్రధాన అర్చకులు యం.ప్రసా దుశర్మ పంచామృత ఫలాభిషేకం పూజలు నిర్వ హించి అనంతరం స్వామివారి మూలవిరాట్టును ఇతర దేవతామూర్తులను పట్టువస్త్రాలు పూలమా లలతో అలంకరణ చేసి పూజలను నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవస్థానం ఆవరణలో గోమాతను పూజించి గోపూజా కార్యక్రమం తదుపరి దేవస్థానం అధ్వర్యంలో మండల టిడిపి సీనియర్ నాయకులు మన్నేపల్లి రవికుమార్ దంపతులు భక్తులతో కలిసి స్వామివారికి మహానైవేద్యం సమర్పించి పూజలుచేసి కర్పూర హారతులు ఇచ్చారు. ఈ పూజా కార్యక్రమాల్లో మండల టిడిపి నాయకులు మన్నేపల్లి రవికుమార్, సంగిశెట్టి రమేష్, చావా సుబ్బయ్య, మండల పిఏసియస్ డైరెక్టర్, జనసేన నాయకులు తోట నారాయణ, మన్నేపల్లి సురేష్, పలువురు భక్తులు, మాలధారణ స్వాములు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## బస్సులో దొరికిన వస్తువులను అప్పగించిన కొండయ్య




కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి డిపోకు సంబంధించిన ఎపి 39 జడ్ 0535 బస్సులో పొదిలి నుండి కనిగిరికి బస్సులో ప్రయాణించిన కనిగిరి పట్టణానికి చెందిన బి.అశోక్ కనిగిరిలో దిగి వెళ్లిపోయారు. బస్సు కనిగిరి గ్యారేజ్ లోకి వెళుతున్నపుడు సెక్యూరిటీ పాయింట్ లో విధి నిర్వహణలో ఉన్న హెడ్ కానిస్టేబుల్ ఎస్.కొండయ్య శనివారం సాయంత్రం బస్సును తనిఖీ చేయుచుండగా ప్రయాణికుల సీట్ల మధ్యలో ఉన్న పదిహేను వేలు విలువైన బాక్స్, బ్యాగ్‌ను గమనించి వాటిని తీసుకోని భద్రత విభాగం గదిలో భద్రపరిచారు. బస్సు దిగిన తన వస్తువులను గమనించిగా బాక్స్, బ్యాగ్ లేనందున వస్తువులు బస్సులో మరచిపోయానని గమనించి వెంటనే డిపో వద్దకు వచ్చి గ్యారేజ్ గేటు దగ్గర ఉన్న డ్రైవర్లను అడుగుతుండగా అది గమనించిన ఆర్టీసీ హెడ్ కానిస్టేబుల్ ఆ ప్రయాణికుడి వద్దకు వెళ్లి విచారించగా ప్రయాణికుడు బస్సు వివరాలు టిక్కెట్ వివరాలు తెలియపరచగా హెడ్ కానిస్టేబుల్ ఎస్. కొండయ్య భద్రపరచిన బ్యాగ్, బాక్స్ అప్పగించడం జరిగింది. అలాగే ఒంగోలు నుండి కనిగిరికి ప్రయాణించిన నరేంద్ర అనే ప్రయాణికుడు కు బస్సులో మరచిపోయిన వస్తువులను అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా విలువైన వస్తువులు తిరిగి అప్పగించినందుకు ఆర్టీసీ సేవలు మరువలేనివని డిపో మేనేజర్‌కు, హెడ్ కానిస్టేబుల్‌కు, ఆర్టీసీ సిబ్బందికి ఇరువురు ప్రయాణికులు ధన్యవాదములు తెలిపారు.



## మొంథాపై అధికారుల సమావేశం

తాళ్లూరు, మేజర్‌న్యూస్: ప్రభుత్వ ఆదేశాల మేరకు తాళ్లూరు మండల తహసీల్దారు కార్యాలయంలో మండల స్పెషల్ ఆఫీసర్ ఏ.కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, విజిలెన్స్ అధ్యక్షతన 'మోంథా తుఫాన్'కు ముందస్తు జాగ్రత్త చర్యలపై మండల స్థాయి, గ్రామ స్థాయి అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాను ప్రభావిత ప్రాంతాలను ముందుగానే గుర్తించాలి. గ్రామాలలో అవసరమైన అత్యవసర సామాగ్రి (జెనరేటర్లు, మినీ టార్చ్‌లు, తాగునీటి సదుపాయం) సిద్ధంగా ఉంచాలి. రక్షణ కేంద్రాల పరిశుభ్రత, తాగునీటి సరఫరా, సూపర్ క్లోరినేషన్ తప్పనిసరిగా చేయాలన్నారు. శానిటేషన్ ఏర్పాట్లు చేయాలి. ఎమర్జెన్సీ కాంటాక్ట్ నంబర్లు అందరికీ అందుబాటులో ఉంచాలి. ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి భయాందోళనలు లేకుండా చూడాలి. డ్యూటీ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకోబడును అని ఆయన అధికారం హెచ్చరించారు. అందరూ అధికారులు సమయానికి హాజరై, తుఫాన్ నివారణ చర్యల్లో చురుకుగా పాల్గొనాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బి.రమణ రావు, పి.అజిత, ఎంపీడీఓ, ఎస్ఐ, ఏఈ, అంగన్వాడీ, కరెంట్ ఏఈ, హౌసింగ్ ఏఈ, మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.



## ఏపి ఎన్జీఓ నూతన కమిటీ ఏకగ్రీవం

కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి తాలూకా ఏపి ఎన్జీఓ యూనిట్ ఎన్నికలు ఆదివారం జరిగాయి. 16 పోస్టులకు ఒక్కొక్క నామినేషన్ మాత్రమే దాఖలు చేయడంతో మొత్తం యూనిట్ కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి కె.మంజేష్ ప్రకటించారు. ఎన్జీఓ అధ్యక్షులుగా పివి రమణారెడ్డి (ఏఎస్ఓ కనిగిరి), సెక్రటరీగా షేక్ హజరత్ అలీ (సీనియర్ సహాయకులు), కోశాధికారిగా బి.మల్లికార్జున రావు (పంచాయతీ కార్యదర్శి), ఉపాధ్యక్షులుగా కెటీవీ నరసింహారావు(సీనియర్ సహాయకులు), డాక్టర్ బి.హను సందీప్ (వైద్యాధికారి), ఎం.ఈశ్వర్ రెడ్డి (అగ్రికల్చరల్ అసిస్టెంట్), బి.జాన్ బాబు(సీనియర్ సహాయకులు), జీవి అరవింద (పంచాయతి కార్యదర్శి), ఆర్గనైజింగ్ సెక్రెటరీగా షేక్ నాసర్ వలి(వీఆర్వో), జాయింట్ సెక్రెటరీలుగా పివిసి కిరణ్ కుమార్ (పంచాయతీ కార్యదర్శి), జీ.కిరణ్ కుమార్ (సీనియర్ సహాయకులు), బి.మనోహర్ రెడ్డి(ఏహెచ్ఏ), సిహెచ్ సతీష్ (వెల్ఫేర్ అసిస్టెంట్), ఎం.శివన్నారాయణ (సర్వే అసిస్టెంట్), వి.పద్మావతమ్మ (ఏఎన్ఎం) ఎన్నికయ్యారు. స్టేట్ కౌన్సిలర్‌గా ఎస్.రాంప్రసాద్ (పంచాయతీ కార్యదర్శి), జి.రమేష్ (సీనియర్ సహాయకులు), షేక్ మస్తాన్ (ఎంపిహెచ్ఎస్) డిఈసిగా ఎం.రామలింగారెడ్డి (జూనియర్ సహాయకులు), షేక్ నాయబ్ రసూల్ (ఇరిగేషన్) ఎన్నికయ్యారు.



## 30 మంది విద్యార్థినులు ఎన్‌సిసికి ఎంపిక

బాపట్ల మేజర్‌న్యూస్: బాపట్ల మహిళా ఇంజనీరింగ్ కళాశాల 10వ ఆంధ్ర గర్ల్స్ బెటాలియన్ గుంటూరు డివిజన్ ఎన్ సి సి కింద 30 మంది విద్యార్థినిలకు ప్రవేశం కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్ రావు, గుంటూరు బెటాలియన్ సీనియర్ జిసిఐ జెస్సి, జీసీఐ మాధురి, పిఐ స్టాఫ్ యస్ రాజు, బృందం ఆధ్వర్యంలో పరుగు పందెములు, వివిధ రకాల పరీక్షలు నిర్వహించి ఎన్సీసీలో 30 మంది బాలికలను ఆదివారం సెలెక్ట్ చేశారు. ఈ సెలెక్ట్ అయిన విద్యార్థుల గురించి జీసీఐ జెస్సి మాట్లాడుతూ ఎన్ సి సి వలన భవిష్యత్తులో మీయొక్క రాబోవు ఉద్యోగాల్లో, మీ శారీరిక మానసిక దారుఢ్యాన్ని పెంపొందించుకోటానికి ఎంతగానో ఉపకరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్ రావు,ఎన్.సి.సి కెర్ టేకర్ నవ భాను, అధ్యాపకులు పాల్గొన్నారు.

# పునరావాస కేంద్రాలు పరిశీలించిన కలెక్టర్

**రేపల్లె నియోజకవర్గ పరిధిలో పర్యటించిన కలెక్టర్, ఆర్డీవో, కమిషనర్**

**అన్ని రకాల మందులు, డాక్టర్లు సిద్ధంగా ఉండాలని ఆదేశాలు**

రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె డివిజన్ పరిధిలో 'మొంథా' తుఫాన్ ప్రభావం ఎక్కువగా ఉంటుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ తెలిపారు. ఆదివారం రేపల్లె రెవెన్యూ డివిజన్ కేంద్రంలో మున్సిపల్ హైస్కూలులో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని, ఎస్టీకాలనీని ఆర్డీఓ, కమిషనర్‌తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ సోమవారం ఉదయం నుంచి తుఫాన్ ప్రభావం ఉంటుందని తెలిపారు. రేపల్లె డివిజన్ పరిధిలో అన్ని సచివాలయ పరిధిలో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఉరుములు మెరుపులతో కూడిన ఈదురు గాలులు వర్షం రావడం జరుగుతుందని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వ అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని, ప్రభుత్వ అధికారులకు ప్రజలు సహకరించాలన్నారు. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజల కోసం సచివాలయ పరిధిలో అన్ని రకాల సదుపాయాలతో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలు అధికారులకు సహకరించి పునరావాస కేంద్రాలకు చెరుకు వలన్నారు. మత్స్యకారులు ఎవ్వరు కూడా సముద్రంలోకి, కృష్ణ నదిలోకి, వాగులు వంకలు వద్దకి చేపల వేటకు వెళ్లరాదని తెలిపారు. ప్రజలకు ఏమైనా ఇబ్బందులు కలిగిన ఆర్డీఓ ఆఫీసులో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేసి తెలియజేయాలని ప్రజలకు చూచించారు. అంతకుముందు రేపల్లె





మండలం కేంద్రంలో లోతట్టు ప్రాంతంలో ఉన్న ఎస్టీ కాలనీ, రేపల్లె డివిజన్ కేంద్రం మున్సిపల్ హై స్కూల్ నందు ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రం, కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను పరిశీలించారు. కాలనీ ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆర్డీఓను ఆదేశించారు. మున్సిపాలిటీ పరిధిలో డ్రైనేజీ కాల్వలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఆదేశించారు. సిహెచ్‌సిలో అన్నిరకాల మందులు, డాక్టర్లు సిబ్బంది అందరూ సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్, ఆర్డీఓ యన్.రామలక్ష్మి, కమిషనర్ సాంబశివరావు, తహసిల్దార్ మోర్ల శ్రీనివాసరావు, ఎంపిడిఓ రవిబాబు, మండల స్థాయి అధికారులు తదితరులు ఉన్నారు.

# ప్రజలను అప్రమత్తం చేయండి

**'మొంథా' తుపానును ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండండి**

**ప్రజలకు ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి**

**కలెక్టర్ల టెలికాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబునాయుడు ఆదేశం**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : మొంథా తుఫాన్ రాష్ట్రంపై తీవ్ర ప్రభావం వలన ఈనెల 27, 28, 29 తేదీల్లో తీరప్రాంత జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు, తీవ్రమైన గాలులు వీస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఆదివారం అన్ని జిల్లాల కలెక్టర్లతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాయుగుండం 28 ఉదయం నాటికి తీవ్రమైన తుఫానుగా మారుతుందని, ఈ సమయంలో ఎక్కడా ఎటువంటి ప్రాణ-ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. మచిలీపట్నం నుంచి కాకినాడ ప్రాంతం వరకు తుఫాన్ తీవ్ర ప్రభావం చూపిస్తుందని, ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేసేలా సమాచార వ్యవస్థలు సిద్ధంగా ఉండాలని చెప్పారు. ఎస్ఎంఎస్ అలర్ట్స్, సోషల్ మీడియా, ఐవీఆర్ఎస్ కాల్స్, వాట్సాప్‌ల ద్వారా ప్రజలకు ముందస్తుగా హెచ్చరికలు పంపించాలన్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు తుఫాన్ ప్రభావంపై సమాచారం వేగంగా చేరవేసి, నష్ట నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.



ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ఇప్పటికే తీర జిల్లాలలో మోహరించాయని వెల్లడించారు. తుఫాన్‌పై ప్రెడిక్టివ్ మోడల్, రియల్ టైమ్ డేటా ఆధారంగా విశ్లేషణ చేస్తున్నామన్నారు. రిజర్వాయర్లు, ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో నీటిమట్టాలను నిరంతరం పర్యవేక్షించి అందుకు అనుగుణంగా కార్యాచరణ అమలు చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 27,000 సెల్ టవర్లను డీజిల్ జనరేటర్లతో సిద్ధం చేశామని అన్నారు. విద్యుత్, టెలికాం, తాగునీటి సరఫరా వ్యవస్థకు ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని నిర్దేశించారు. సముద్ర తీర ప్రాంత ప్రజలను తక్షణమే సమీపంలోని తుఫాన్ రక్షణ కేంద్రాలకు తరలించి పునరావాసం కల్పించాలని సూచించారు. తుఫాన్ తీవ్రతను బట్టి విద్యాసంస్థలకు ఆయా జిల్లాల కలెక్టర్లు సెలవులు ప్రకటించాలన్నారు. మరోవైపు పంటనష్టం వివరాలను స్పష్టంగా తెలుసుకునేలా వ్యవసాయ శాఖ-ఆర్టీజీ వ్యవస్థ సమన్వయంతో పని చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఈసారి మొంథా తుఫాన్‌ను సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు వివిధ జిల్లాలకు ఇప్పటికే ప్రత్యేక అధికారులను నియమించామని, ప్రతీ శాఖ, ప్రతీ విభాగం సమన్వయంతో పనిచేయాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. ప్రజల ఆస్తి, ప్రాణ, మౌలిక సదుపాయాల రక్షణకు ప్రభుత్వ యంత్రాంగం బాధ్యత తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. ఈ టెలి కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, డిజాస్టర్ మేనేజ్మెంట్ పిడి మాధురి, వ్యవసాయ శాఖ జెడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ సీట్లు అమ్ముకున్న చరిత్ర జగన్‌ది: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ



దర్శి, మేజర్‌న్యూస్: మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేస్తున్నామని గ్లోబల్ ప్రచారం చేస్తూ సంతకాల సేకరణ పేరుతో ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నారని దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. వైసిపి కోటి సంతకాల సేకరణ బోకస్ అని కొట్టిపారేశారు. కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరణం చేయడం లేదని అది కేవలం దుష్ప్రచారం మాత్రమేనని ఖండించారు. జగన్ అండ్ సైకో బ్యాచ్‌కి మెడికల్ కాలేజీలను గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. ఒక్కసారి అని చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్మోహన్‌రెడ్డి మెడికల్ కాలేజీ నిర్మాణాలకు ఒక పైసా కూడా ఖర్చు పెట్టకపోగా 50 శాతం ఎంబిబిఎస్ సీట్లను అమ్ముకున్నారని విమర్శించారు. జీవో 107, 108, 133 ద్వారా 35 శాతం సెల్ఫ్ ఫైనాన్స్ మరో పదిహేను శాతం ఎన్నారై కోట కింద మెడికల్ సీట్లో అమ్ముకున్న చరిత్ర వారిదని దుయ్యబట్టారు. సెల్ఫ్ ఫైనాన్స్ ఎంబిబిఎస్ సీట్లకు 12 లక్షలు ఎన్నారై సీట్లకు 20 లక్షలు ఫీజు నిర్ణయించి దోచుకొని 50 శాతం సీట్లను ప్రైవేటీకరించింది జగన్ కాదా అని ప్రశ్నించారు. జగన్ హయాంలో రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కాలేజీలకు ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని వివరించారు. 28 మెడికల్ కాలేజ్లు స్థాపించిన ఘనత సీఎం చంద్రబాబు, ఎన్టీఆర్‌లదేనని స్పష్టం చేశారు. ప్రజల తీర్పుకు మతిభ్రమించిన వైసిపి నేతలు ఇలాంటి దుష్ట ప్రచారాలకు తెరతీస్తున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ లక్ష్మీ పిలుపునిచ్చారు.

## నేడు కలెక్టరేట్ 'మీకోసం' రద్దు: కలెక్టర్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : మొంథా తుపాను దృష్ట్యా సోమవారం నిర్వహించాల్సిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజిఆర్ఎస్) నిమిత్తం ఒంగోలుకు రావద్దని కోరారు.

**మూడు రోజులు పాఠశాలకు సెలవులు**

మొంథా తుఫాన్ నేపథ్యంలో ఈనెల 27, 28, 29 తేదీల్లో జిల్లాలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు సెలవు దినాలుగా ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని అన్ని రకాల ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు గురుకుల పాఠశాలలు, కళాశాలలు ఇతర విద్యాసంస్థలు అన్నింటికి ప్రకటించినట్లు కలెక్టర్ తెలిపారు.

## ఒంగోలులో దారుణం

**ఇద్దరు క్యాటరింగ్ మహిళల మధ్య వివాదం**

**లక్ష్మీచౌదరి అనే మహిళను కిడ్నాప్ చేసి చిత్రహింసలు**

**వివస్త్రను చేసి వీడియోలు చిత్రీకరణ**

**సోషల్ మీడియాతో వీడియోలు పెట్టిన యువకులు**

**ఫ్రెండ్ సహాయంతో తప్పించుకొని స్టేషన్‌లో ఫిర్యాదు, కేసు నమోదు**

**పోలీసుల అదుపులో ఇద్దరు మహిళలు**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలులో దారుణం చోటు చేసుకుంది. ఇద్దరు క్యాటరింగ్ మహిళలు మధ్య వివాదం తలెత్తింది. ఈ క్రమంలోనే లక్ష్మీ చౌదరి అనే మహిళను కిడ్నాప్ చేశారు. అంతటితో ఆగకుండా గృహ నిర్భందం చేసి చిత్ర హింసలకు గురి చేసి నగ్న వీడియోలు తీసి పైశాచిక ఆనందం పొందారు. వివరాల్లోకి వెళితే ఒంగోలులో ఇద్దరు క్యాడరింగ్ మహిళలు వివాదం చెలరేగింది. ఈ క్రమంలోనే కర్నూల్ రోడ్డు అన్న క్యాంటీన్ వద్ద లక్ష్మీ చౌదరి అనే మహిళలను మరో మహిళ కిడ్నాప్ చేశారు. అక్కడ నుండి మిరియాలపాలెం సెంటర్‌లోని ఓ గృహంలో బంధించి చిత్ర హింసలకు గురి చేశారు. ఆడ మనిషి అని చూడకుండా దాడికి తెగపడ్డారు. అంతటితో ఆగకుండా బాధిత మహిళను వివస్త్రను చేసి వీడియోలు తీశారు. ఇద్దరు మహిళలతో పాటు నలుగురు యువకులు ఇందులో ఉన్నారు. నగ్న వీడియోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దీంతో వైరల్‌గా మారింది. స్నేహితురాలు సహాయంలో గృహ నిర్భందం నుంచి తప్పించుకొని పోలీసులను ఆశ్రయించింది. జరిగిన విషయం మొత్తం పోలీసులకు తెలిపింది. దీంతో పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు. వైద్య నిమిత్తం రిమ్స్ వైద్యశాలకు తరలించారు. టు టౌన్ సిఐ శ్రీనివాసరావు రిమ్స్‌లో చికిత్స పొందుతున్న బాధిత మహిళతో మాట్లాడారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఈ కేసును పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి వాస్తవాలను తెలియజేస్తామని తెలిపారు. ఇద్దరు మహిళలను అదుపులోకి తీసుకున్నట్లు తెలియజేశారు.



## బాపట్ల వాక్‌థాన్‌లో యువత

సూర్యప్రతినిధి, బాపట్ల

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ శాఖ, ఆస్టర్ రమేష్ హాస్పిటల్ గుంటూరు సంయుక్తంగా ఆదివారం వాక్‌థాన్ నిర్వహించారు. పాత నందాయపాలెం నుండి కర్లపాలెం లోని ఆర్యవైశ్య కళ్యాణ మండపం వరకు జరిగిన వాక్‌థాన్‌లో సుమారు 500 మంది వరకు విద్యార్థులు, పోలీసులు, ఆస్టర్ రమేష్ హాస్పిటల్ యాజమాన్యం, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఆర్ డీఎస్పీ విజయ సారథి మాట్లాడుతూ బాపట్ల జిల్లా ఎస్పీ శ్రీ బి. ఉమా మహేశ్వర్ గారి ఆదేశాల మేరకు పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా జిల్లా పోలీస్ శాఖ, ఆస్టర్ రమేష్ హాస్పిటల్ యాజమాన్యం కలిసి సంయుక్తంగా వాక్‌థాన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ వాక్‌థాన్ కార్యక్రమంలో పోలీస్ శాఖ నుండి 100 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారని అన్నారు. కర్లపాలెం హై స్కూల్, భార్గవి పబ్లిక్ స్కూల్, హైవిండ్స్ పబ్లిక్ స్కూల్, చింతలపాలెం హై స్కూల్, ప్యార్లీ జడ్పీ హై స్కూల్, ఎం.వి. రాజుపాలెం జడ్పీ హై స్కూల్‌ల నుండి సుమారు 300 మందికి పైగా విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఆర్ఐ మౌలుద్దీన్, కర్లపా లెం ఎస్సై రవీంద్ర, ఆస్టర్ రమేష్ హాస్పిటల్ తరఫున చీఫ్ డాక్టర్ భరత్, డాక్టర్ సురేష్ , దాసరి అనూష , మానవతా సంస్థ మరియు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తనుగుంట్ల వెంకట సుబ్బయ్య, ట్రెజరర్ తనుగుంట్ల లలితబాబు, సెక్రటరీ పరమం, స్థానికంగా ఉన్న వివిధ పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దగచ్చులు వంతెనను పరిశీలించిన అధికారులు



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: సంతనూతలపాడు సమీపంలో గల ఒంగోలు- కర్నూల్ రహదారిలో ఉన్న పెద్ద గచ్చులు వంతెనను ఆదివారం మండల స్పెషల్ ఆఫీసర్, జిల్లా మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.శ్రీహరి, తాహసిల్దార్ ఎస్.ఎల్.నారాయణ రెడ్డి, ఎంపీడీవో డి.సురేష్ బాబు, ఏఎస్ఐ జి.వెంకట్రావుతో కూడిన అధికారులు బృందం పరిశీలించారు. సంతనూతలపాడు నుండి ఒంగోలు వెళ్లే రహదారిలో ఉన్న వంతెనకు ఒక పక్క పెద్ద రంధ్రం ఏర్పడినది. రెండో వైపు నుండి వాహనాలు జరుగుతున్నాయి. భారీ వర్షాలను దృష్టిలో పెట్టుకొని దెబ్బ తిన్న ఈ వంతెనను స్పెషలాఫీసర్ శ్రీహరితో కూడిన అధికారుల బృందం పరిశీలించారు. తదుపరి దీనిపై ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాయక్, జెఇ దాసరి మాధవరావులతో స్పెషల్ ఆఫీసర్ శ్రీహరి ఫోన్లో మాట్లాడారు. బాగా తీవ్రంగా దెబ్బతిన్న వంతెనపై సంబంధిత ఆర్ అండ్ బి అధికారులకు తెలియజేశారు. తక్షణమే దెబ్బతిన్న వంతెన నిర్మాణం ఆవశ్యకత ఎంతైనా కలదని స్పెషల్ ఆఫీసర్ పేర్కొన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లనట్టు స్పెషల్ ఆఫీసర్ శ్రీహరి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో పి.రవికు మార్, ఎంఈఓ డి.వెంకా రెడ్డి, హాస్టల్ వార్డెన్స్ శ్రీనివాసరావు, రవి, ఐసిడిఎస్ సూపర్వైజర్ సావిత్రి, మండల విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్ బివి.కృష్ణ, ఎన్.ఎస్ పి.జె.ఇలు కరిముల్లా, రమణారెడ్డి, మండల ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో వాసంతి, తదితరులు స్పెషల్ ఆఫీసర్ శ్రీహరి వెంట పాల్గొని దెబ్బ తిన్న వంతెనను పరిశీలించిన వారిలో ఉన్నారు.



## ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ

రేపల్లె, మేజర్‌న్యూస్: భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా జి కళ్యాణ్ ఎం సూర్య ప్రకాష్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం స్థానిక కార్యాలయంలో జరిగిన సమావేశంలో నూతన కమిటీ ఎన్నుకున్నారు. సహాయకార్యదర్శి వై.నవీన్, గర్ల్స్ కన్వీనర్ గా పి.హేమనాగ శ్రీ,సహాయ కార్యదర్శిలుగా బి.జాన్సన్ బాబు,వి.వంశీ గోవర్ధన్ రాజు,పి.సుమంత్, కే.సంజయ్,ఉపాధ్యక్షులు కే.సుబ్రమణ్యం,ఎం.అరుణ ప్రసాద్,పి.సుమంత్ లుగా,గర్ల్స్ కో కన్వీనర్ కె.భవానీ లను కొత్తగా కమిటీలో ఎంపిక చేశారు.

## బీచ్‌ల్లో సముద్ర స్నానాలు నిషేధం: డిఎస్పీ ఆవుల శ్రీనివాసరావు



రేపల్లె, మేజర్‌న్యూస్: మంథా తుఫాన్ దృష్ట్యా నిజాంపట్నం, దిండి, పరిశావారిపాలెం, నక్షత్ర నగర్ బీచ్ ల నందు కార్తీకమాసం సముద్ర స్నానాలు నిషేదించబ డినవని డి.ఎస్.పి ఆవుల శ్రీనివాసరావు సూచించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సదరు బీచ్ ల యొక్క సరిహద్దులు మూసివేయబడినవి. మంథా తుఫాన్ ప్రభావం 27.10.2025 వ తేదీ నుండి 29.10.2025 వ తేదీ వరకు ఉంటుంది. అందువలన జాలర్లు సముద్రం పై చేపల వేట కు వెళ్ళకూడదని సూచించారు. ప్రజలకు సహాయ సహకారాలు అందించేందుకు డివిజన్ పరిధిలో పోలీసులు నిత్యం అందుబాటులో ఉంటారని తెలిపారు. తుఫాన్ సమయంలో లోతట్టు ప్రాంత ప్రజలందరూ ఇళ్ళల్లోనే ఉంటూ ఎలాంటి ఆస్థి, ప్రాణ నష్టం జరగకుండా అప్రమత్తముగా ఉండాలని డి ఎస్ పి కోరారు.




## బాపట్లలో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో తుఫాన్ హెచ్చరికలు

బాపట్ల మేజర్‌న్యూస్: కలెక్టర్ సూచనతో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో తీరప్రాంతంలో మైక్ ద్వారా ప్రజలను ఆదివారం అప్రమత్తం చేశారు. పాండురంగాపురం, హనుమాన్ నగర్, మరుప్రోలు వారి పాలెం, రామచంద్రాపురం, దేవనూతల గ్రామాలలో మైక్ ద్వారా తుఫాను ముందు జాగ్రత్త చర్యలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. బీచ్ తాత్కాలిక మూసివేత కార్యక్రమాలలో పోలీసు వారికి రెడ్ క్రాస్ బృందం సహాయం చేపట్టింది. కార్యక్రమంలో నారాయణ భట్టు, రమణబాబు, సంగాని ఏడుకొండలు, నవనీత కృష్ణ పాల్గొన్నారు.

## గ్రంథాలయానికి సొంత భవనం నిర్మించాలి




రేపల్లె, మేజర్‌న్యూస్: గ్రంథాలయానికి సొంత భవనం నిర్మించి ఖాళీగా ఉన్న గ్రంథాలయ పోస్టులు భర్తీ చేయాలని భారత ప్రజాతంత్ర యువ జన సమాఖ్య డివైఎఫ్ఐ కార్యదర్శి కెవి లక్ష్మణరావు కోరారు. ఆదివారం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పట్టణంలోని శాఖ గ్రంధాలయాన్ని పరిశీలించి అనంతరం కార్యదర్శి కెవి లక్ష్మణరావు మాట్లాడుతూ గ్రంథాలయం నిర్వహిస్తున్నటువంటి అద్దె భవనం పూర్తిగా పాడైపోయింది స్లాబు పగిలిపోయి వర్షపు నీరు పడుతుంది పట్టణ ప్రాంతంలోని అనేకమంది విద్యార్థులు యువకులు కాంపిటేటివ్ ప్రిపేర్ అవుతున్న విద్యార్థులు గ్రంథాలయాన్ని ఉపయో గించుకొని చదువుకుంటున్నారు కాబట్టి శాఖా గ్రంధాలయానికి సొంత భవనం నిర్మించాలని అదేవిధంగా గ్రంధాలయంలో పనిచేసే సిబ్బంది కనీసం 4 లేదా 5 మంది ఉండవలసిన రాగా కేవలం ఇద్దరు మాత్రమే గ్రంధాలయ నిర్వ హణకు పని చేస్తున్నారు కాళీ ఉన్న గ్రంథాలయ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పట్టణంలోని శాఖ గ్రంథాలయానికి సంబంధించి చంద్రమౌళి పార్క్ ఆవరణలో 15 సెంట్లు స్థలం ఉంది గతంలో కోటి ఐదు లక్షలు భవన నిర్మాణానికి నిధులు కేటాయించారు కానీ ఆచరణలో ఏమి జరగలేదు కనీసం ఇప్పటికైనా విద్యార్థులు యువకులకు అందుబాటులో ఉండే విధంగా గ్రంథాలయానికి శాశ్వత భవనం నిర్మించి కాళీ పోస్టును భర్తీ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ అధ్యక్షులు సిహెచ్ ప్రకాష్ , ఎం.సూర్య, ఎం రత్నబాబు పాల్గొన్నారు.

## వెంకటసురేష్‌కు ఏపీజే అబ్దుల్ కలాం అవార్డు




కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలంలో గత 24 సంవత్సరాలుగా విద్యా, సేవా రంగాలలో శ్రీ భార్గవి హై స్కూల్ డైరెక్టర్ పివి సురేష్ చేస్తున్న సేవలు అభినందనీయమని గుంటూరు కృష్ణా జిల్లాల మాజీఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు అన్నారు. ఆదివారం గుంటూరు రెవిన్యూ కళ్యాణ మండపంలో నేషనల్ ఏపీజే అబ్దుల్ కలాం 2025 అవార్డు ప్రధాన ఉత్సవ సభలో లక్ష్మణరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అవార్డు ప్రధాన ఉత్సవ సభలో లక్ష్మణరావు మాట్లాడుతూ విద్యారంగంతో పాటుగా సుమారు 15 సంవత్సరాల పాటు జర్నలిస్టుగా పనిచేసిన సురేష్ సేవలు మరువలేనివి అన్నారు. సభలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ వహీద్ హుస్సేన్ మాట్లాడుతూ రానున్న కాలంలో సురేష్ మరిన్ని సేవా కార్యక్రమాల తో పాటుగా ఎంతోమంది విద్యా ర్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దాలని కోరారు. జన విజ్ఞాన వేదిక ప్రెసిడెంట్ వి లక్ష్మణ రెడ్డి ఎస్ పి ఎల్ టి ఓ టీచర్స్ ఆర్గనైజేషన్ నేషనల్ ప్రెసిడెంట్ పి నాగయ్య అప్పమ వైస్ ప్రెసిడెంట్ మస్తాన్రావు రాష్ట్ర జాయింట్ సెక్రటరీ కాటూరి వెంకటేశ్వరరావు అప్ప స్టేట్ ట్రెజరర్ చెరుకూరి శ్రీహరి ఏసీ లా కాలేజ్ వైస్ ప్రిన్సిపల్ రాణి శ్రీ అమృత వర్షిని పలువురు శ్రీ భార్గవి హై స్కూల్ డైరెక్టర్ పివి సురేష్ లక్ష్మీ దంపతులను దిశాలు వాళ్ళు పూలమాలలు మెమొంటోళ్లు తో ఘనంగా సత్కరించారు .

## తుఫాను సమయంలో ప్రజలకు అందుబాటులో ఉండండి



బాపట్ల, మేజర్‌న్యూస్: తుఫాను తీవ్రత దృష్ట్యా ప్రజలందరికీ వైసీపీ పార్టీ శ్రేణులు అందుబాటులో ఉండాలని మాజీ డిప్యూటీ స్పీకర్ వైయస్సార్సీపి బాపట్ల ఇంచార్జ్ కోన రఘుపతి ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన బాపట్ల నియోజకవర్గ పరిధిలోని మండలాలు,పట్టణ అధ్యక్షులు, సముద్రతీర గ్రామాల్లో ఉన్న వైసీపీ నాయకులతో ఆయన ఫోన్లో మాట్లాడారు. ఎప్పటికప్పుడు వాతావరణ శాఖ అందజేస్తున్న సూచనలు గమనిస్తూ, తుపాను తీవ్రత తగ్గే వరకు అందుబాటులో ఉండాలన్నారు. ప్రాణ నష్టం జరగకుండా అధికారులతో సమన్వయం చేసుకుని ప్రజలందరికీ వాతావరణ శాఖ అందించి హెచ్చరికలను తెలియజేయాలి, జిల్లా కలెక్టర్ అందించే ఆదేశాలను నిత్యం ప్రజలకు చేరవేసి గ్రామస్తులను అప్రమత్తం చేయాలన్నారు. సందర్భంగా ఆయన పలు గ్రామాల పార్టీ నాయకులతో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. ఆయనతో పాటు పట్టణ వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు కాగిత సుధీర్ బాబు ఉన్నారు.

## మొంథా పట్ల ప్రజలు అప్రమత్తగా ఉండాలి: తహసీల్దార్



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: భారీ తుఫాను ప్రభావం కారణంగా వెలిగండ్ల మండలంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తాసిల్దార్ ఎన్.వాసు ప్రకటనల్లో తెలిపారు. రాబోయే మూడు రోజులలో తుఫాను ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, వాగులు, వంకలు పొంగిపొర్లే ప్రమాదం ఉన్నందున, ఎట్టి పరిస్థితుల్లోనూ కాల్వలు, వాగులు దాటకూడదని హెచ్చరించారు. కంట్రోల్ రూమ్ కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా రైతులు తమ పంటల ఉత్పత్తులను సురక్షిత ప్రాంతాలకు తరలించుకోవాలని తెలిపారు. వెలిగండ్ల కంట్రోల్ రూమ్ నెంబర్ 9281034473లను సంప్రదించాలన్నారు.



## అబ్దుల్ కలాం ప్రతిభ అవార్డు అందుకున్న పోలీసురావు

కర్లపాలెం, మేజర్‌న్యూస్: ఉపాధ్యాయ వృత్తిలో గత 29 సంవత్సరాల నుండి విద్యాభివృద్ధిలోను, గత 14 సంవత్సరాల నుంచి సామాజిక సేవలోను కృషిచేసిన ఇనకొల్లు పోలీస్ రావు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జాతీయ ప్రతిభ అవార్డు మాజీ గుంటూరు, కృష్ణ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు చేతులపై అందుకున్నారు.ఈ సందర్భంగా పోలీసు రావు మాట్లాడుతూ చేస్తున్న సామాజిక సేవ ను, పాఠశాల అభివృధి చేసినందుకు గాను ఈ అవార్డును అందించారని తెలిపారు. కర్లపాలెం మండలంలోని మండల ప్రముఖులు,ఉపాధ్యాయులు, అధికారులు ఆయనను అభినందించారు.

## డి కె పట్టాల రికార్డులను పరిశీలించి నివేదిక



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం పేరలి గ్రామంలో పేదలకు ఇచ్చిన పట్టాల విషయంలో డి కె పట్టాల రికార్డులను పరిశీలించి అవసరమైన చర్యలు చేపడతామని బాపట్ల ఆర్ డి ఓ గ్లోరియా అన్నారు.పేరలి గ్రామంలో 5 పేదలకు ఇచ్చిన సర్వే నెంబర్ 550,552/4 లో 5.15 ఎకరాలను 5 గురు పేదలకు ఇచ్చిన డి కె పట్టాల విషయంపై రికార్డులను పరిశీలించి నివేదికను జిల్లా కలెక్టర్ కు అందజేస్తామన్నారు.మెంతా తుపాను పై మండల అధికారులను అప్రమత్తం చేసేందుకు ,మండల పరిస్థితులను తెలుసుకొనేందుకు రెవెన్యూ కార్యాలయంకు వచ్చినట్లు ఆర్ డి ఓ గ్లోరియా తెలిపారు.ఈ సందర్భంగా పేరలిలోని పేదలకు ఇచ్చిన డి కె పట్టాలను పేరలి వంశీకృష్ణ, లక్ష్మీ సుజాత పేరున ఆడంగల్,1బి లు తహశీల్దార్ కార్యాలయం మార్చేశారని బాధితులు శనివారం జాయింట్ కలెక్టర్ భావన,కలెక్టర్ వినోద్ కుమార్ లను కలసి తహశీల్దార్ పై ఫిర్యాదు చేసారని చర్యలు ఏమైనా చేపడుతున్నారా అనే ఈ విషయంపై విలేకర్లు అడిగిన ప్రశ్నలకు ఆర్ డి ఓ గ్లోరియా పై విధంగా వివరించారు.డి కె పట్టాలను పరిశీలించారు.



## లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్పెషల్ లైన్ ప్రత్యేక అధికారి ప్రార్ధసారథి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మరో తుఫాన్ పుట్టే అవకాశాలు ఉన్నాయని ముందు జాగ్రత్త కొరకు మండలంలోని లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమ త్తంగా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించా రు. జరుగుమల్లి, కే.బిట్రగుంట, పంగులూరివారి పాలెం, చింతలపాలెం, నందనవనం గ్రామాలలో పాలేరు సమీపంలో ఉన్న ప్రజలకు వద్దకు వెళ్లి తుఫాన్ పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్త గురించి పలు సూచించారు. వీరి వెంట ఎమ్మార్వో పి.మురళి, ఎంపీడీవో ఎంవి రమణమూర్తి, విఆర్ఓ చైతన్య పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఏపిటిఎఫ్ కృషి




కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఏపిటీఎఫ్ కార్యాలయంలో నూతన ఉపాధ్యాయుల కోసం ఆదివారం అవగాహన సమావేశం నిర్వహించారు. నూతనంగా నియమితులైన ఉపాధ్యాయులకు సంఘ చరిత్ర, సంఘం పోరాటాలు, ఉపాధ్యాయ హక్కులు, బాధ్యతలు, సేవా నియమావళి అంశాలపై సమగ్రంగా వివరించారు. ఈ సందర్భంగా ఏపిటీఎఫ్ జిల్లా అధ్యక్షులు వాకా జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా విధుల్లో చేరిన ఉపాధ్యాయులు విధుల పట్ల బాధ్యతగా ఉంటూనే, హక్కులను తెలుసుకోవాలని, వారికి ఉన్న సెలవులను అవసరమైన మేరకు మాత్రమే వినియోగించుకోవాలన్నారు. ప్రస్తుతం ప్రభుత్వాలు అవలంభిస్తున్న విధానాలు ఇబ్బందికరంగా ఉన్నాయని ఉపాధ్యాయ డిమాండ్ల సాధనకు ఉద్యమానికి సహకరించాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి డి.శ్రీనివాసులు మాట్లాడుతూ ఏపీటిఎఫ్ 78 సంవత్సరాలుగా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి అవిశ్రాంతంగా కృషి చేస్తున్నదని అన్నారు. సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు చేయడంలో ముందుంటుందని నూతన ఉపాధ్యాయులందరూ ఏపీటీఎఫ్‌లో సభ్యులుగా చేరి సంఘాన్ని బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్, రాష్ట్ర కౌన్సిలర్ పి.రాజ్ కుమార్, జోన్ నాయకులు పొట్టెండ్ల మాలకొండయ్య, కెవి సుబ్బయ్య, జి. రామక్రిష్ణ, షేక్ హుస్సేన్, హజరత్ రెడ్డి, నజీర్, నాలి వెంకటయ్య, యన్.రమేష్ బాబు, పెన్నా వెంకటేశ్వర్లు, మేకల శ్రీనివాసులు, మచ్చ ప్రసాద్, షేక్ ఖాజా మస్తాన్, జెయస్ ఆనంద్ బాబు, కె. చెన్నయ్య, ఇండ్ల ప్రసాద్, ఒంగోలు వెంకటేశ్వర్లు, వి నరేంద్ర, బి రవీంద్ర, గువ్వల వెంకటేశ్వర్లు, జి.హరి బాబు, ముప్పురి రాధ కృష్ణ, మండల, జిల్లా నాయకులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మండల తెలుగు యువత కమిటీ నియామకం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అదేశాలమేరకు మండల తెలుగు యువత కమిటీ కార్యవర్గాన్ని ఆదివారం మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్ నియమించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మండల తెలుగుయువత అధ్యక్షుడుగా కామనబోయిన వెంకటస్వామి (సర్పంచ్), ఉపాధ్యక్షులు బోయిన మాలకొండయ్య, వేంపాటి బాలకాశయ్య, ప్రధానకార్యదర్శి బొరిగొర్ల కొండయ్య, కార్యనిర్వాహణ కార్యదర్శులు ఇండ్ల శ్రీనివాసులు, కోటగిరి ప్రసాద్ కార్యదర్శులుగా అట్లూరి భార్గవ్, ఉర్లగంటి రమణయ్య, భువనేశ్వర సురేష్‌లను నియమిస్తూ ప్రకటించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మండల తెలుగుయువత కార్యవర్గాన్ని అభినందిస్తూ యువశక్తితో టిడిపి అభివృద్ధి సాధ్యమని ప్రభుత్వ పథకాలు ప్రజల్లో తీసుకువెళ్లి పార్టీ అభివృద్ధికి కృషిచేయాలని తెలిపి సన్మానించి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొబ్బూరి రమేష్, యన్.సి.మాలకొండయ్య, మన్నేపల్లి శ్రీనివాసులు, సింగిల్ విండో చైర్మన్ చెరుకుపల్లె వెంకటరెడ్డి, బొర్రాజు శ్రీనివాసులు(లాయర్), కె.వెంకటకొండయ్య, గుజ్జుల తిరపతయ్య, బత్తుల వెంకటాద్రి, పోకల మాల్యాద్రి, రేనాటి వెంకటేశ్వర్లు, ఎఎంసి డైరెక్టర్ బి.వి.రమణ, చంద్రశేఖర్, మహబూబ్ బాషా, పెద్దయ్య, తిరపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రజిత్‌కుమార్‌కు ఏఎస్ఐగా పదోన్నతి



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని చందోలు పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహించిన మత్తె ఇంద్రజిత్ కుమార్ చుండూరు పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ ఏఎస్ఐ గా పదోన్నతి పొందారు. ఆదివారం చుండూరు పోలీస్ స్టేషన్లో బాధ్యతలు స్వీకరించారు. నిజాయితీతో విధులు నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందుతూ విశిష్ట సేవలు అందిస్తున్న ఇంద్రజిత్తుకు మండల ప్రజలు అభినందనలు తెలియజేశారు.



## రమణయ్య కుటుంబాన్ని పరామర్శించిన బుర్రా

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని చాకిచర్ల గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన తోట రమణయ్య కుమారుడు రాంబాబు కుటుంబాన్ని మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం వైస్సార్సీపీ ఇంచార్జ్ బుర్రా మధుసూదన్ యాదవ్ ఆదివారం పరామర్శించారు. ఆయన వెంట నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొంథా తుపాన్ నేపథ్యంలో బాపట్ల జిల్లా ఆరోగ్య శాఖ సన్నద్ధత చర్యలు



సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: మంతా తుపాన్ ప్రభావం దృష్ట్యా బాపట్ల జిల్లా యంత్రాంగం అప్రమత్తమైందని..బాపట్ల జిల్లా కలెక్టర్ గా ఆదేశాల మేరకు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్. విజయమ్మ పర్యవేక్షణలో ఆరోగ్య శాఖ పూర్తి స్థాయి సన్నద్ధత చర్యలు చేపట్టింది.తుపాన్ ప్రభావం ఉండే అవకాశమున్న తీర ప్రాంత మండలాల్లో ప్రత్యేక వైద్య బృందాలను ఏర్పాటు చేశారు. ప్రతి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అత్యవసర చికిత్సా పరికరాలు, ఔషధాలు, పాముకాటు మందులు, %ూ=ూ% ద్రావణాలు, ప్రథమ చికిత్స సామగ్రి సమృద్ధిగా నిల్వ చేశారు.అవసరమైతే తుపాన్ ప్రభావిత ప్రాంతాలకు తక్షణమే తరలించేందుకు మొబైల్ మెడికల్ టీమ్‌లు సిద్ధంగా ఉంచబడ్డాయి. అలాగే, వ్యాధుల వ్యాప్తి నివారణకు డీసీటీ (డిసీజ్ కంట్రోల్ టీమ్‌లు).అన్ని ఆసుపత్రులు 24 గంటల విధుల్లో ఉండాలని వైద్య అధికారులు ఆదేశించబడ్డారు. వైద్య సిబ్బంది తుపాన్ సమయంలో ప్రజలకు అవసరమైన ఆరోగ్య సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నారు.బాపట్ల జిల్లా కంట్రోల్ రూమ్ ద్వారా 24 గంటల పాటు వైద్య సహాయం మరియు సమాచారం అందుబాటులో ఉంటు ంది. కంట్రోల్ రూమ్ ఫోన్ నంబర్: 08643293668 సంప్రదించాలన్నారు.

## పోలీస్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు ఏర్పాటు



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: సంగుపాలెం కోడూరు పరిధిలో చందోలు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వెంకట శివకుమార్ ఆధ్వర్యంలో బహిరంగ ప్రదేశాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరి యానెట్ సౌపాటి చందోలు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శివకుమార్ ని అభినందించి మండల పరిధిలో భద్రతకు వీరు చేస్తున్న కృషిని అభినందిస్తూ మండలంలోని మిగతా గ్రామాలలో కూడా వీరి ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు ఏర్పాటు త్వరలో పూర్తి అవుతాయని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సందర్భ ంగా శివకుమార్ మాట్లాడుతూ సిసి కెమెరా ద్వారా భద్రత, నిఘా, రియల్ టైమ్ పర్యవేక్షణ మరియు సంఘటనలను రికార్డ్ చేయడం వంటివి ఇళ్ళు, కార్యాలయాలు, వ్యాపారాలు మరియు పబ్లిక్ ప్రదేశాలలో నేరాలను నివారిం చడానికి, దొంగతనాలను ఆపడానికి, ప్రమా దాలు జరిగినప్పుడు సాక్ష్యాలను అందించడా నికి, మరియు అవాంఛిత కార్యకలాపాలను నివారించడానికి ఉపయోగపడతాయన్నారు.ఈ ఆధునిక సీసీటీవీ కెమెరాలు పూర్తి చీకటిలో కూడా పనిచేస్తాయి మరియు 24/7 నిరంతర పర్యవేక్షణను అందిస్తాయి. రికార్డ్ చేయడం ద్వారా నేరస్థులను గుర్తించడానికి లేదా చట్టపరమైన చర్యలకు సాక్ష్యంగా ఉపయోగిం చవచ్చు అని తెలిపారు. గ్రామస్తులు చట్టాన్ని గౌరవించి భద్రతకు ప్రాముఖ్యత ఇవ్వాలని గ్రామస్తులను ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో చందోలు పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మొంథా దృష్ట్యా పాఠశాలలకు సెలవు



రేపల్లె, మేజర్‌న్యూస్: రాబోవు మంతా తుఫాను తీవ్రతను దృష్టి లో వుంచుకొని ఈ నెల 27, 28 29 అనగా సోమవారం నుండి బుధవారము వరకు బాపట్ల జిల్లా లోని అన్నీ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలకు సెలవు దినములుగా ప్రకటించడం జరిగినదని ఆర్ డి ఓ రామలక్ష్మి తెలిపారు. ఆదివారం ఆర్ డి ఓ మాట్లాడుతూ రాబోవు మంతా తుఫాను తీవ్రతను దృష్టి లో వుంచుకొని రేపల్లె డివిజన్లోని అన్నీ తహశీల్దారు వారి కార్యాలయములు రెవెన్యూ డివిజినల్ అధికారి వారి కార్యాలయము, రేపల్లె లయందు కంట్రోల్ రూంను ఏర్పాటు చేయడం జరిగినదని తెలిపారు. దీని ద్వారా అందరు పంచాయతీ స్థాయి నుంచి మండలస్థాయి అధికారులు మరియు జిల్లా స్థాయి అధికారులు కూడా 24ఐ7 అందుబాటులో వుంటారన్నారు. కావున ప్రజలు తమ యొక్క అత్యవసర సమస్యలను క్రింద తెలియజేసిన కంట్రోల్ రూం ఫోన్ నంబరులు ద్వారా ప్రభుత్వ యంత్రాగమునకు తెలియజేసి పరిష్కరించు కోవాలని సూచించారు. రెవెన్యూ డివిజినల్ అధికారి వారి కార్యాలయము, రేపల్లె 08648 293795, మున్సిపల్ కార్యాలయము, రేపల్లె 08648 226354,తహశీల్దారు వారి కార్యాలయము, రేపల్లె 8639217261, తహశీల్దారు వారి కార్యాలయము, అమర్తలూరు 9494027916, తహశీల్దారువారి కార్యాల యము, భట్టిప్రోలు 8179886300, తహశీ ల్దారు వారి కార్యాలయము, చెరుకుపల్లి 9676 45918, తహశీల్దారు వారి కార్యాలయము, కొల్లూరు 77948 94544, తహశీల్దారు వారి కార్యాలయము, నగరం 9959303789, తహ శీల్దారు వారి కార్యాలయము, నిజాంపట్నం 8520924882, తహశీల్దారు వారి కార్యాల యము, వేమూరు 9397601694, తహశీల్దారు వారి కార్యాలయము, చుండూరు 9492923803 నంబర్లను సంప్రదించాలని ఆర్డీవో కోరారు.

## తుపాను నేపథ్యంలో ప్రజలకు అండగా ప్రభుత్వం



పిట్టలవానిపాలెంమేజర్ న్యూస్: ఎస్టి కాలనీ ప్రజలను మండల కన్వీనర్ మహమ్మద్ అప్జల్ అప్రమత్తం చేశారు. ఆదివారం మండలంలోని చందోలు గ్రామపంచాయతీ పరిధిలో ప్రభుత్వం రెండు పునరావస కేంద్రాలు ఎన్.బి జడ్పీ హైస్కూల్, మండల ప్రాథమిక పాఠశాల లో ఏర్పాటు చేసిందని కాలనీ ప్రజలకు వివరిం చారు. గర్భిణీ స్త్రీలకు ప్రత్యేకంగా కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో వసతి ఏర్పాటు చేసిందని తెలిపారు.



## ఆరోగ్యం అవగాహనపై ర్యాలీ

కర్లపాలెం, మేజర్‌న్యూస్: ప్రమాదాలు జరిగినప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా క్షతగాత్రులను బతికించవచ్చని అష్టర్ రమేష్ హాస్పిటల్ గుండె వైద్యులు వివేక్ విక్రంరెడ్డి తెలిపారు.గుంటూరు ఆస్టర్ రమేష్ హాస్పిటల్,మానవతా స్వచ్ఛంద సంస్థ, పోలీసులు ఆధ్వర్యంలో ఆరోగ్యంపై అవగాహన ,పోలీస్ అమరవీరుల దినోత్సవంను పురస్కరించుకుని కర్లపాలెం కల్యాణ శ్రీనివాస రైస్ మిల్లు నుంచి వాసవి ఆర్యవైశ్య కల్యాణ మండపం వరకు భారీ వాకథాన్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ విక్రంరెడ్డి మాట్లాడుతూ ప్రమాదాలు జరిగినప్పుడు 5 రకాల చర్యలు క్షతగాత్రులను సేఫ్ స్థలంలో ఉంచడం,రెండు చేతులతో భుజాలపై ఒత్తిడి చేయడం,108 కు కాల్ చేయడం ,పల్స్ చెకింగ్ చేయడం,30 సార్లు సి పి ఆర్ చేయడం వంటివి చేయడం ద్వారా ప్రమాద బాధితులను బతికించవచ్చన్నారు .ఈ కార్యక్రమంలో ఏ ఆర్ డి ఎస్ పి విజయ సారధి,ఆడ్మిన్ ఆర్ ఐ మౌలుద్దీన్ ,ఎస్ ఐ రవీందర్ ,మానవతా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు తునుగుంట్ల వెంకట సుబ్బారావు, లలితబాబు,మంతెన నాగరాజు,మందపాటి పరమానందకుమార్,అట్ల బాలాజీ రెడ్డి,ప్రభుత్వ ,ప్రవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పి.విజయ భాస్కరరెడ్డి, వేణు మాధవ్,పేరలి వెంకట సురేష్,అరె శ్రీనివాసరావు, విద్యార్థులు,100 మంది పోలీస్ సిబ్బంది, మానవతా స్వచ్ఛంద సేవా సభ్యులు, ఈస్టర్ రమేష్ హాస్పిటల్ సిబ్బంది, ముస్లిం సమైక్య వేదిక సభ్యులు పాల్గొన్నారు.

## పల్లికోనలో మురుగునీటి పారుదలకు మోక్షం



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: గత కొంతకాలంగా కురుస్తున్న వర్షపు నీరు నిలిచి ఉండటంతో నివాస ప్రాంతాల వారు భలే ఇబ్బందులు ఎదుర్కొన్న నేపథ్యంలో ఈ విషయాన్ని శాసనసభ్యులు ఆనందబాబు గారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని పల్లిపాలెం ఎంపిటిసి దున్న తిరుపతి బాబు తెలిపారు.ఆయన ఆదేశాల మేర ఆదివారం జెసిబితో అంబేద్కర్ కాలనీ 9వ వార్డులో జెసిబితో కాలువలు తీయించి మురుగు నీటిని బయటకు పంపించడం జరిగిందని తిరుపతి బాబు తెలిపారు. ఎంతో ఆ ప్రాంతవాసులు ఇబ్బందులు తీరిన లేనని ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే ఆనందబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ.మాజీ సర్పంచ్ లు రాయన ప్రసాదరావు,మండవ రామ కోటేశ్వరరావు నీటిపారుదల శాఖ నెంబర్ షేక్ ఖలీల్ గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రావూరి ప్రసాదు, చిలుమూరు రఘు,రావూరి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుపానుపై అధికారులు అప్రమత్తంగా ఉండాలి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: ఈ నెల 26 నుండి 29వ తేదీ వరకు మంతా తుఫాన్ ప్రభావంపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆదివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా పర్యవేక్షణలో మండల స్థాయి అధికారులతో అత్యవసర సమావేశం ఆదివారం నిర్వహించారు. తుఫాను ప్రభావం పర్యవేక్షణ కోసం జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడి మండల ప్రత్యేక అధికారి అర్జున్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'మంతా తుఫాను' హెచ్చరికల దృష్ట్యా ప్రజలకు అవసరమైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలియజేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో తుఫాను ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా ఉండాలన్నారు. తుఫాను ప్రభావంపై మండల ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. తుఫాను సందర్భంగా ప్రజలకు ఎలాంటి సమస్య తలెత్తిన మండల కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కమాండ్ కంట్రోల్ రూమ్‌కు తెలియజేయాలని కోరారు. ప్రతి గ్రామ సచివాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మండల పరిషత్ అధికారులను కోరారు. సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మండల ప్రత్యేక అధికారి అర్జున్ నాయక్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా, మండల తాహాసిల్దార్ ఎన్.వాసు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఆర్డబ్ల్యూఎస్) పవన్ కుమార్, పంచాయతీరాజ్ ఏఈ బ్రహ్మయ్య, ఇరిగేషన్ ఏఈ రామకృష్ణ, మండల వ్యవసాయ శాఖ అధికారి తమ్మినేని శిల్ప, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, రెవెన్యూ, మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

చుండూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చుండూరు మండలానికి చెందిన 10 మంది అనారోగ్యంతో ప్రైవేటు వైద్యశాలల్లో చికిత్స లు చేఇంచు కున్నారు.చికిత్సల కోసం అయిన బిల్లులను వేమూరు నియోజక వర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు వారి రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ కార్యాలయానికి పంపించారు.తదుపరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కుల రూపంలో పెదగాదెలవర్రు గ్రామ నివాసికాకర్లమూడి నవీన్ కు రూ 58,601 లు, వేల్పూరి హేమంత్ కుమార్ కు రూ 55,250 లు,ఆరమండ సీతారామయ్య కు రూ 42,450 లు, చుండూరు గ్రామంకు చెందినగంగవరపు వెంకట నాగార్జున కు రూ 83,916 లు,వేజెండ్ల భాగ్యమ్మ కు రూ 32,100 లు,సజ్జా పెద సాంబయ్య కు రూ 10,000 లు మోదుకూరు గ్రామం కు చెందిన కొల్లి అంజమ్మ కు రూ 87,729 లు,పెనుగుదురుపాడు గ్రామానికి చెందినబడుగు సాంబశివ రావు కు రూ 42,800 లు,ఆలపాడు గ్రామంకు చెందిన కనపర్తి చేతయ్య కు రూ 41,800 లు,యడ్లపల్లి గ్రామంకు చెందిన జాస్తి సామ్రాజ్యం కు రూ 32,723 లు.మొత్తం రూ 4,87,369 లు మంజూరు చేసి ఉన్నారు.మంజూరు అయిన మొత్తాన్ని వారికి,వారి కుటుంబ సభ్యులకు వేమూరు నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో చెక్కు రూపంలో అందచేసిన మాజీ మంత్రి మరియు వేమూరు నియోజక వర్గ శాసనసభ్యులు నక్కా ఆనంద బాబు ఆదివారం క్యాంపు కార్యాలయంలో అందజేశారు.



## ఉచిత వైద్య శిబిర్యానికి విశేష స్పందన

చీరాల, మేజర్‌న్యూస్: వాడరేవు శ్రీ రామానంద ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆశ్రమం ఆవరణలో షుగరు వ్యాధికి ఉచిత వైద్య శిభిరం ఆదివారం నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి వర్షంను సైతం లెక్క చేయకుండా వేకువ జాము నుండే వచ్చిన 1224 మంది శిభిరానికి హాజరయ్యారు. వీరందరికి ఉచితంగా వైద్య పరీక్షలు చేశారు. నెల రోజులకు సరిపడు మందులు ఉచితంగా అందజేశారు. అనంతరం శిభిరానికి హాజరైన వారందరికి అల్పాహారం, తాగునీరు, ఇతర సహాయక ఏర్పాట్లు చేశారు. వర్షం కారణంగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. షుగర్ వ్యాధి బాధితులు వేచి ఉండ కుండా వేగంగా వైద్య పరీక్షలు చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసి త్వరగా పరీక్షలు చేసినట్లు తెలిపారు. విస్తృత ఏర్పాట్లతో వచ్చిన వారందరికీ మందులు అందించినట్లు తెలిపారు. వైద్య శిభిరంలో డాక్టర్ ఎం రాజరాజేశ్వరి, డాక్టర్ కమలా రాజేశ్వరి, డాక్టర్ లలిత్ ప్రకాష్, డాక్టర్ పేట శ్రీకాంత్, డాక్టర్ ప్రకాష్ వైద్య పరీక్షలు చేశారు. ట్రస్ట్ ఉపాధ్యక్షులు కె కృష్ణారావు, సాయి ఫణికిషోర్, చందన, కామేశ్వరరావు, ఎంజి శంకరరావు, బసవరావు, కుమార్, కె లింగరాజు, మోహన్, మిత్ర ల్యాబ్ వలి, గోపాల్, వాడరేవు స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, చీరాల మహిళా కళాశాల విద్యార్థులు రోగులకు ఆహారం, తాగునీటి వసతులు, సహాయక ఏర్పాట్లు చేశారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై ప్రజా ఉద్యమం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: పేద విద్యార్థులకు వైద్యవిద్యను అందించడానికి వైసిపి ప్రభుత్వం స్థాపించిన మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయడానికి కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు ప్రజాఉద్యమం నిర్వహిస్తున్నట్లు మండల వైసిపి అధ్యక్షుడు పాలగుళ్ల మల్లికార్జునరెడ్డి, వైసిపి టియుసి జిల్లా అధ్యక్షుడు మితికేల గురవయ్య, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి, పలువురు నాయకులు అన్నారు. వైసిపి అధిష్ఠానం అధినేత జగన్మోహనరెడ్డి పిలుపుమే రకు ఆదివారం మండలంలోని ఆనికాళ్ళపల్లె పంచాయతీలో కోటిసంతకాల సేకరణ కార్యక్ర మం నిర్వహిఒచారు. రాష్ట్రంలో 17 వైద్యకళా శాలలు మంజూరు చేయించి దాదాపు 75శాతం పనులు పూర్తిచేసి కొన్నికాలేజీల్లో వైద్య విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తున్నట్లు కూటమి ప్రభుత్వం స్వార్ధ పూరిత ఆలోచనతో ప్రైవేటుపరం చేయడానికి చర్యలు తీసుకోవడం మంచిపద్ధతి కాదన్నారు. ఈ కార్యక్రమంలో పాలగుళ్ల మల్లికార్జునరెడ్డి,మితికేల గురవయ్య, దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి, సర్పంచ్ చెరుకుపల్లె రాధాకృష్ణారెడ్డి, భువనగిరి వెంకటయ్య, ఎంపి టిసిలు బి.తిరుపతిరెడ్డి, మన్నేపల్లి పెద్దన్న, వైసి పి నాయకులు బత్తుల దేవరాజు, రమణారెడ్డి, బండిపద్మనాభం, వి.బ్రహ్మారెడ్డి, సుబ్బారెడ్డి, బాలబ్రహ్మయ్య, మహిళలు, అభిమానులు పాల్గొన్నారు.

## మండల టిడిపి యువత అధ్యక్షుడిగా వెంకటస్వామి



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండల తెలుగుయువత అధ్యక్షుడుగా మండలంలోని చెర్లోపల్లె పంచాయతీ సర్పంచ్ కామనబోయిన రమణమ్మ కుమారుడు యువనేత కామనబోయిన వెంకటస్వామిని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అదేశాలమేరకు ఆదివారం మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరిరమేష్ ప్రకటించారు. ఈ సందర్భంగా గత ఎన్నికల్లో మండలంలో టిడిపి మెజారిటీ సాధించడానికి కృషిచేసిన వెంకటస్వామి టిడిపి అధిష్ఠానం పిలుపినిచ్చిన ప్రతికార్యక్రమంలో పాల్గొని పార్టీవిధేయుడుగా మండల టిడిపి మాజీ అధ్యక్షుడు, ప్రభుత్వ కనీసవేతనాల సలహామండలి సభ్యులు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్యకు ముఖ్యఅనుచరుడుగా ఉంటూ మండలంలో టిడిపి నాయకులు కార్యకర్తల అభిమానాన్ని పొందిన యువనేత కామనబోయిన వెంకటస్వామిని మండల తెలుగుయువత అధ్యక్షుడుగా నియమించడం పట్ల పలువురు అభినందన శుభాకాంక్షలు తెలిపారు.

## బాపట్లలో వాక్‌థాన్ కార్యక్రమంలో యువత



సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ శాఖ, ఆస్టర్ రమేష్ హాస్పిటల్ గుంటూరు వారు సంయుక్తంగా ఆదివారం వాక్‌థాన్ కార్యక్రమం నిర్వహించారు. పాత నందాయపాలెం నుండి కర్లపాలెం లోని ఆర్యవైశ్య కళ్యాణ మండపం వరకు జరిగిన వాక్‌థాన్‌లో సుమారు 500 మంది వరకు విద్యార్థులు, పోలీసులు, ఆస్టర్ రమేష్ హాస్పిటల్ యాజమాన్యం, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఆర్ డీఎస్పీ విజయ సారధి మాట్లాడుతూ బాపట్ల జిల్లా ఎస్పీ శ్రీ బి. ఉమా మహేశ్వర్ గారి ఆదేశాల మేరకు పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా జిల్లా పోలీస్ శాఖ, ఆస్టర్ రమేష్ హాస్పిటల్ యాజమాన్యం కలిసి సంయుక్తంగా వాక్‌థాన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ వాక్‌థాన్ కార్యక్రమంలో పోలీస్ శాఖ నుండి 100 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారని అన్నారు. కర్లపాలెం హై స్కూల్, భార్గవి పబ్లిక్ స్కూల్, హైవిండ్స్ పబ్లిక్ స్కూల్, చింతలపాలెం హై స్కూల్, ప్యార్లీ జడ్పీ హై స్కూల్, ఎం.వి. రాజుపాలెం జడ్పీ హై స్కూల్ల నుండి సుమారు 300 మందికి పైగా విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఆర్ఐ మౌలుద్దీన్, కర్లపాలెం ఎస్సై రవీంద్ర, ఆస్టర్ రమేష్ హాస్పిటల్ తరఫున చీఫ్ డాక్టర్ భరత్, డాక్టర్ సురేష్ , దాసరి అనూష , మానవతా సంస్థ మరియు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తనుగుంట్ల వెంకట సుబ్బయ్య, ట్రెజరర్ తనుగుంట్ల లలితబాబు, సెక్రటరీ పరమం, స్థానికంగా ఉన్న వివిధ పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌ఎస్‌పి కాలవలో నీటి ప్రవాహం తగ్గింపు: ఈఈ విజయలక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్: రైతుల ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకొని సాగర్ కాలంలో నేటి ప్రవాహాలను తాత్కాలికంగా తగ్గిస్తున్నట్లు దరిశి ఎన్ఎస్పి ఈఈ యు.విజయలక్ష్మి తెలిపారు. ముంత తూఫాన్ ప్రభావం వలన నీటి ప్రవాహం తగ్గిస్తున్నట్లు, త్రిపురాంతకం పుల్లలచెరువు కురిచేడు దర్శి ముండ్లమూరు మండల రైతులకు తెలిపారు. తూఫాన్ రాబోయే నాలుగైదు రోజులలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని వాతావరణ శాఖ తెలి యజేయడంతో నీటి ప్రవాహం తగ్గించినట్లు ఆమె తెలిపారు.

## ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం రద్దు: ఎస్పీ



బాపట్ల మేజర్‌న్యూస్: తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో సోమవారం బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జరగవలసిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఆదివారం పత్రికా ప్రకటనలో వెల్లడించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బుర్రా



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పెద్దపట్టపు పాలెం గ్రామంలో పామంజీ తిరుపతి రమణమ్మ కుమారుడు రాజేష్, యోజితల వివాహానికి హాజరై ఆదివారం వధూవరులను మాజీ శాసనసభ్యులు, కందుకూరు నియోజకవర్గం వైస్సార్సీపీ ఇంచార్జ్ మధుసూదన్ యాదవ్ ఆశీర్వదించారు. ఆయన వెంట నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫోర్జరీ డాక్యుమెంట్ కేసులో రిమాండ్

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని చంద్రపాలెం గ్రామానికి చెందిన మల్లెల వెంకాయమ్మ డాక్యుమెంట్ ఫోర్జరీ కేసులో సంతనూతలపాడుకు చెందిన చిట్టెంశెట్టి అంకారావుకు ఒంగోలు ఫస్ట్ క్లాస్ ఏడియం 14 రోజులు రిమాండ్ విధించినట్టు సంతనూతలపాడు సబ్ ఇన్స్పెక్టర్ వేజెం డ్ల అజయ్ బాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వెంకాయమ్మ భర్త మల్లెల సుబ్బారావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు సబ్ ఇన్స్పెక్టర్ అజయ్ బాబు పేర్కొన్నారు. దీనిపై అంకారావును కోర్టుగా హాజరుపరచగా నవంబర్ 7వ తేదీ వరకు న్యాయమూర్తి రిమాండ్ విధించినట్టు ఆయన తెలిపారు.



## ప్రజా ఉద్యమం పోస్టర్ ఆవిష్కరణ

పామూరు, మేజర్‌న్యూస్: నవంబర్ 4న కనిగిరిలో జరగబోయే మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాలు ప్రజా ఉద్యమం ర్యాలీకి సంబంధించిన పోస్టర్‌ను పామూరు వైయస్ఆర్సీపీ మండల పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి, రాష్ట్ర మహిళా విభాగం జోనల్ అధ్యక్షురాలు, మండల ఎంపిపి గంగసాని లక్ష్మీ ఆదివారం పట్టణంలోని వైకాపా కార్యాలయంలో ఆవిష్కరి ంచారు. ఈ సందర్భంగా వైకాపా మండల అధ్యక్షుడు గంగసాని హుస్సేన్ రెడ్డి మాట్లాడుతు వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు పార్టీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ సారథ్యంలో జరుగుతున్న ప్రజా ఉద్యమం వైయస్ఆర్సీపీ ప్రభుత్వ ప్రజా సంకల్పానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. రాష్ట్ర ప్రజల ఆరోగ్య భద్రతను ప్రైవేటు లాభం కోసం ముట్టడించాలనే ప్రయ త్నాలకు పూనుకుందన్నారు. పామూరు మండలం లోని నాయకులు, కార్యకర్తలు కనిగిరి ర్యాలీలో భాగస్వామ్యం అవ్వాలి అని పిలుపు నిచ్చారు. ఎంపీపీ గంగసాని లక్ష్మీ మాట్లాడుతూ మెడికల్ విద్యా హక్కు ప్రతి పేద విద్యార్థికి దక్కాలన్నారు. వైయస్ జగన్ తెచ్చిన ప్రభుత్వ వైద్య కళాశాలలు పేద ప్రజల జీవితాలను మార్చే దిశగా మైలురాయిగా నిలుస్తున్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్సీపీ నేతలు గట్ల విజయభాస్కర్ రెడ్డి, కల్లూరి రామిరెడ్డి, జొన్నలగడ్డ గోవిందయ్య, షేక్ చాంద్ బాషా, షేక్ నాయబ్ రసూల్, శ్రీరామ్ శ్రీనివాసులు, మెడబలి గురవయ్య, మిరియం రామారావు, నాగి రసూల్, పిరికిటి వెంకట నారాయణ, కోడూరి రామసుబ్బారెడ్డి పాల్గొన్నారు.